


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

గురువారం , 10 జూలై 2025

పేజీలు 16














## పేదరికం లేని సమాజ నిర్మాణమే
# ప్రభుత్వ లక్ష్యం

### "సుపరిపాలనలో తొలి ఏడాది" లో ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు ఆర్థిక పరిపుష్టి కలిగించి, పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. "సుపరిపాలనలో తొలి ఏడాది" కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 7వ వార్డులో బుధవారం ఆయన తమ పరిపాలనలో చేపట్టిన పథకాల గురించి ప్రచురించిన కరపత్రాలను అందజేసి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది పాలనలో ప్రభుత్వం అందజేసిన సామాజిక పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ, తల్లికివందనం తదితర పథకాలపై ఆయన లబ్దిదారులను ఆరా తీశారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందక పోతే, అలాంటి వారిని గుర్తించి వెంటనే పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ హనుమంతరెడ్డి, పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, బండి చిన్న, దబ్బిడి శివ, గాజుల వెంకటేశులు, పురుషోత్తం, టంకశాల హనుమంతు, బళ్లారి జ్యోతి, పూజారి తిప్పయ్య, కడ్డిపుడి మాబు, సంపత్ కుమారి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లులో వర్షం కోసం రైతుల పూజలు



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్ :** గత నెల రోజులుగా వర్షాలు మొహం చాటు వేయడంతో రైతులు విత్తులు విత్తుకోవడానికి అదును దాటిపోతుండడం కారణంగా వర్షం కోసం పాత గుంతకల్లు శివాల యంలో ప్రత్యేక పూజలు జరిపించి గ్రామ బొడ్రాయికి 116బిందెలతో నీళ్లు పోసి వర్షం కోసం పూజలు చేసినారు. ఈ కార్యక్రమంలో పాత గుంతకల్లు యువకులు, రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు పంటల బీమా పథకాలపై అవగాహన

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రైతులు పంటల భీమాపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోకుండా ప్రభుత్వము రైతులకు భీమా సౌకర్యము కల్పిస్తోంది. ఖరీఫ్ సీజను 2025కు గాను ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన, పునర్మించిన వాతావరణ పంటల భీమా అనే రెండు పథకాలను ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు. రైతులు గడువులోపు ఈ భీమాలను తీసుకొని పంట నష్టపోయినప్పుడు ఆర్థికంగా సాయం పొందవచ్చున్నారు. రైతుకు ప్రీమియం భారాన్ని అతి తక్కువగా నిర్ణయించడం ఈ పథకంలోని ముఖ్యమైన విషయం అన్నారు. ఈ పథకం క్రింద ఖరీప్ కాలంలో సాగు చేయు ఆహార మరియు నూనె గింజల పంటలన్నింటికి రైతు కట్టవలసిన ప్రీమియం అతి తక్కువగా 2 శాతము మరియు రబీ పంట కాలమునకు రైతు కట్టవలసిన ప్రీమియం 1.5శాతము మాత్రమే. వార్షిక వాణిజ్య మరియు ఉద్యాన పంటలకు రైతు కట్టవలసిన ప్రీమియం 5శాతము వరకు ఉంటుంది. మొత్తము ప్రీమియంలో రైతు కట్టగా మిగిలిన ప్రీమియాన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిష్పత్తిలో సమానంగా భరిస్తాయన్నారు.

## చిట్టీల ముసుగులో దందాలు చేస్తున్న
# ప్రభుత్వ అయ్యవార్లు

### గత ఆరు నెలల్లో ముగ్గురు అయ్యవార్లు,

**చిట్టీలు వేసి సుమారు పది కోట్లు ఐపి..**

**రాప్తాడు సమీప పాఠశాలలో, చిట్టీలు నిర్వహిస్తూ ఐపీ పెట్టిన అయ్యవారు,సుమారు రూ.3 కోట్లు,స్వాహా,,**

**అనంతపురం నగరంలోని ఒక ప్రభుత్వ స్కూల్లో ఐపి పెట్టిన అయ్యవారు, మూడు కోట్లు సున్నా,, ఐపీ పెట్టిన మూడు నెలల్లో మళ్లీ విధుల్లోకి చేరిన అయ్యవారు,**

**ఉరవకొండలో రూ.3 కోట్లు ఐపి, పెట్టిన అయ్యవారు,**

**అనంతపురంలో సుమారు పదిమంది లక్షల రూపాయల చీటీలు నిర్వహిస్తూ దందాలు, అన్నీ తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు.**

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు, అయ్యవారులు,, లక్షల లక్షల చీటీలు వేస్తూ ప్రజల నెత్తిన టోపీ పెడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడికి పోతారు తమ సొమ్ముకు భరోసా ఎటువంటి ఇబ్బంది లేదు అనే ఉద్దేశంతో ప్రభుత్వ ఉద్యోగుల దగ్గర చిట్టీలు వేస్తూ నిండా మునిగిపోతున్నారు తోటి ఉద్యోగులు వ్యాపారస్తులు అనంతపురం నగరంలో సుమారు పదిమంది ప్రభుత్వ ఉద్యోగులు లక్షల లక్షల చీటీలు వేస్తున్నారు ప్రభుత్వ ఉద్యోగిగా ఉండే చిట్టీలు వేయడం నేరమైనప్పటికీ అడిగేవాడు ఎవరూ లేక వారి చీటీలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వెదజల్లుతున్నాయి.. అన్ని డిపార్ట్మెంటులో ఉన్న ఉద్యోగులు ఈజీగా డబ్బు సంపాదించే మార్గంలో ఉంటూ చిట్టీలు వేస్తూ ఆ డబ్బును రియల్ ఎస్టేట్లో పెట్టుబడి పెడుతూ కోట్లు గడిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగి దగ్గర పెట్టుబడి పెట్టినామనే ధీమాతో చిట్టిలు వేసిన వ్యాపారస్తులు ఒక్కసారిగా చిట్టి వ్యాపారులు చేతులెత్తేయడంతో ఏం చేయాలో దిక్కు తొచక కట్టిన డబ్బులు రాక సతమతమవుతున్నారు. అయ్యవార్లు చిట్టిలే కాక వడ్డీ వ్యాపారం చేస్తూ లక్షలు లక్షలు గడుస్తున్నారు, అనంతపురం నగరంలోని రాజేంద్రనగర్ మున్సిపల్ హై స్కూల్ లో పనిచేస్తున్న ఒక అయ్యవారు చిట్టి డబ్బులు కట్టలేక ఐపి పెడితే మళ్లీ మూడు నెలలకి ఉద్యోగాన్ని ఇచ్చారు. ఇలా ఉన్నంత అధికారులు కూడా పూర్తిస్థాయిలో సహకరిస్తూ ఉండడం వల్ల ప్రభుత్వ ఉద్యోగం నిర్వహిస్తూ కూడా చిట్టీలు నిర్వహించడం ప్రజలను నెత్తిన టోపీ పెట్టడం, ఆనవాయితీగా మారిపోయింది. ఇలాంటి ప్రభుత్వ ఉద్యోగులపై పూర్తిస్థాయిలో విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటే ఇంకోసారి ఇలా జరిగే అవకాశం ఉండదని బాడుతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని డిపార్ట్మెంట్లో ఉన్న ఉద్యోగులు ఏకంగా వడ్డీ వ్యాపారాలు చేస్తూ ఫైనాన్స్ వ్యాపారాలు చేస్తూ మైక్రో ఫైనాన్స్ వ్యాపారాలు చేస్తూ డైలీ కలెక్షన్లు నిర్వహిస్తూ కోట్లకు కోట్లు గడిస్తున్నారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ చేస్తే ఇంకా మరెన్నో విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అయ్యబార్ల ఆగడాలు చిట్టిల ముసుగులో కోట్లు గడిస్తున్న అయ్యవార్ల బాగోతాలు, పేర్లు ఆస్తులు వివరాలతో, లోతుగా మరో సంచికలో

# నూతన కార్మిక చట్టాలు ప్రైవేటీకరణ ఆపాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వి నాయుడు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ నూతనంగా ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలు, ప్రైవేటీకరణ చర్యలని తక్షణమే విరమించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వి నాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఉరవకొండలో కేంద్ర ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలు, ప్రైవేటీకరణ చర్యలని వెంటనే విరమించుకోవాలని అన్ని కార్మిక సంఘాలతో కలిసి ఆయన ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, హమాలి యూనియన్, పంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్లు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుంచి గడియార స్తంభం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. సిఐటియు నాయకులు ఆర్ వి నాయుడు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాల రాస్తూ కార్మికుల చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుల హక్కులను హరించడం దుర్మార్గమన్నారు. ఇందులో భాగంగా అంగన్వాడీలు, ప్రైవేట్ కార్మికులకు, ఔట్సోర్సింగ్ వర్కర్లకు కనీస వేతనాల చట్టం అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శించారు. రైతులకు నల్ల చట్టాలను తీసుకొచ్చి పరిశ్రమల పేరుతో అతి తక్కువ రేటుకు రైతుల భూములను ప్రైవేటీకరణ చేయడం బాధాకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వ్యవసాయ కార్మికులు, పేదలకు ఉపాధి హామీ పథకం ఒక వరం లాంటిదని, అలాంటి పథకానికి తూట్లు పొడిచే అవినీతి అక్రమాల పేరుతో నిధులను తగ్గించి నెలల తరబడి చేసిన పనులకు బిల్లును చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నట్లు దుయ్యబట్టారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం తన తీరును మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మురళి, వీరాంజనేయులు, రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, పంచాయతీ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జడ్పీ హైస్కూల్ నందు
# స్టడీ మెటీరియల్ పంపిణీ

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎం నర్సాపురం గ్రామం జడ్పీ హైస్కూల్ నందు చదువుతున్న ఆరో క్లాస్ నుంచి పదో క్లాస్ విద్యార్థులకు సుమారుగా రూ.20,000లు పైబడి ఖర్చుతో స్టడీ మెటీరియల్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వంకధర్ ప్రదీప్ కుమార్ స్పాన్సర్ చేశారు. హెచ్ఎం మరియమ్మ, రోటరీను ఉద్దేశించి గతంలో స్కూల్ బెంచ్ లు వాటర్ ట్యాంకులు వాషింగ్ స్కూల్స్ మరియు హ్యాపీ స్కూల్ భాగంగా రోటరీ వారు చేసిన సేవలను కొనియాడారు. వంకదార ప్రదీప్ కుమార్ జన్మ వేడుకలను ఈ కార్యక్రమం ద్వారా చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రవికుమార్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదవాలని ధైర్యంగా ఉండాలని మీకు ఎటువంటి సమస్య ఉన్న తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో చర్చించవలసినదిగా కోరారు. రొటేరియన్ విఎల్ గుప్తా బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుధీర్ కార్వా, సెక్రటరీ రవికుమార్, ఫాస్ట్ ప్రెసిడెంట్ మరియు టి ఆర్ఎస్ చైర్మన్ వంకధార ప్రదీప్ కుమార్, రోటరీ సెంట్రల్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, మెంబర్షిప్ చైర్మన్ పిఎల్ గుప్తా, స్కూల్ హెచ్ఎంమరియమ్మ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.




### సరైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందండి - ఏవో పృథ్వీ సాగర్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా కాలువపల్లి గ్రామంలో అధికంగా సాగుచేసిన కంది మరియు మొక్కజొన్న పంట సమగ్ర సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించడం జరిగింది. పై తెలిపిన పంటల్లో ఎరువుల యాజమాన్యం, పురుగు మరియు తెగుళ్ల నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడమైనది. గ్రామంలో జరిగిన వేరుశనగ విత్తన పంపిణీ పరిశీలించడమైనది. రైతులకు కావాల్సిన పనిముట్లను స్ప్రేయర్లను మరియు సూక్ష్మ పోషకాలను త్వరలోనే సబ్సిడీపై అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామానికి కేటాయించిన మట్టి నమూనాలను త్వరగా పరీక్ష కేంద్రానికి పంపాలని కోరడం జరిగినది. అనంతరం గ్రామంలోని మొక్కజొన్న పంటను పరిశీలించి తగిన సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పృధ్వి సాగర్, రైతు శిక్షణ కేంద్రం ఏవో రుమాన, ఏఈఓ అలేఖ్య, విహెచ్ఎ రోజా గ్రామ నాయకులు ప్రభాకర్ రెడ్డి, నీలకంఠ రెడ్డి, జితేంద్ర, రైతులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు

# వ్యతిరేకంగా సమ్మె.. ర్యాలీ

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏ ఐ టి యూ సీ, ఐ ఎఫ్ టీ యు, ఎల్ ఐ సి, పోస్టల్, బ్యాంక్, యూనియన్ నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. కొత్త బస్టాండ్ సెంటర్ నుంచి ఎన్ టి ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కీ వై యస్ ఆర్ సీ పి కార్మిక సంఘం,సీపీఐ, సీపీఐ ఎం ఎల్ న్యూ డెమక్రసీ, పార్టీ మద్దతు తెలడం జరిగింది. ఈ ర్యాలీకి ఏఐటియూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య ఐ ఎఫ్ టీయు అధ్యక్షుడు రామాంజినేయులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఐ ఎఫ్ టీ యు జిల్లా కార్యదర్శి బీ సురేష్, హమాలీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి మహేష్, ఎల్ ఐ సీ యూనియన్ నాయకులు భానుతేజ పాల్గొని ప్రసంగించారు. ఈ సమ్మెకు సీపీఐ నియోజక వర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సీపీఐ పట్టణ గ్రామీణ కార్యదర్శి లు గోపినాథ్ రాము, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండీ గౌస్ మద్దతు తెలిపి ప్రసంగించడం జరిగింది. ఏఐటియుసి అధ్యక్షుడు టీ సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, ఐ ఎన్ టీ సి నాయకులు రామాంజినేయులు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ యూనియన్ డివిజనల్ నాయకులు మహబూబ్ బాషా సెక్రెటరీ అక్బర్,



మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొండయ్య, ఆర్ఎంఎస్ పోస్టల్ యూనియన్ నాయకులు పురుషోత్తం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఐ ఎఫ్ టీ యు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, సత్తార్ ఏఐటియూసీ మండల ట్రెజరర్ చిదంబరం, దాసరి శ్రీనివాసులు, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు వినోద్, రోహిత్, సోమన్న, రవి తదితర నాయకులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు జరగకుండా అవగాహన పెంచుదాం

### బాల్యంలో గర్భధారణ నివారిద్దాం

### వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు జరగకుండా గ్రామస్థాయిలో అవగాహన పెంచాల్సిన బాధ్యత మనపై ఉందని, ఆడపిల్లలు బాల్యంలో గర్భధారణ దాల్చితే అనేక రకాల అనర్థాలు చోటుచేసుకుంటాయని, వాటిని నివారిద్దామని వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి, డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం డాక్టర్ సర్దార్ వలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా హాజరైన గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వాటి వివరాలను సంబంధిత రికార్డులలో నమోదు చేశారు. గర్భవతులు పోషక విలువలతో కూడిన సమతుల ఆహారాన్ని ఆహారంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గర్భవతులకు ఉచితంగా నిర్వహించే ఆరోగ్య పరీక్షలకు పూర్తి భరోసా, సమగ్రమైన, సురక్షితమైన, నాణ్యమైన ప్రసవ సంరక్షణను అందించడమే మాతృత్వ అభియాన్ కార్యక్రమ ఉద్దేశమని డాక్టర్ సర్దార్ వలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ లలిత, ఏఎన్ఎం లు సుకన్య, ఎం ఎల్ హెచ్ పి లు అమృత, సుధ మాధురి, అనురాధ, నిర్మల, భారతి, ఆశా కార్యకర్తలు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి మెగా పీటీఎంకు హాజరుకానున్న... ఆర్థిక మంత్రి పయ్యావుల



### మండల విద్యాశాఖ అధికారి హెచ్ ఈశ్వరప్ప

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న మెగా పీటీఎం 2.0 కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక శాఖ



మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని మండల విద్యాశాఖ అధికారి హెచ్. ఈశ్వరప్ప తెలిపారు. బుధ వారం ఎంఈఓ ఈశ్వరప్ప విలేకరులతో మాట్లాడారు. మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని (పీటీఎం) పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతేడాది డిసెంబర్లో పీ టీ ఎం సమావేశాన్ని నిర్వహించామని, దీనికి రెట్టింపు స్థాయిలో నేడు (గురువారం) మెగా పీ టీ ఎం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సకల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు విద్య ఇంటర్, ఎస్ ఎస్ ఏ, ఆరోగ్య, పోలీసు, సచివాలయ, అటవీ, ఉపాధి వంటి శాఖలు పూర్తిస్థాయిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## నేడే గురు పౌర్ణమి మహోత్సవం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెలుగుప్ప, నక్కలపల్లి గ్రామాలలో షిరిడి సాయి బాబా దేవాలయాల్లో గురు పౌర్ణమి వేడుకలు గురువారం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆషాడ శుద్ధ గురు పౌర్ణమి సందర్భంగా శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో విశేష పూజా కార్యక్రమం వివరాలు ఉదయం 5గంటలకు షిరిడి సాయిబాబాకు కాకడ హారతి 7.15 గంటలకు శ్రీ మహాగణపతి పూజ, 8:30 ఏకవార పంచామృతాభిషేకం,10:30గం అష్టోత్తర నామ పూజ 11:00గం మహా మంగళహారతి 12:10మధ్యాహ్న హారతి సాయంత్రం నాలుగు గంటల నుండి భజన మేళతాలతో పురవీధుల గుండా బాబా చిత్రపటం ఊరేగింపు, 6:15గం సంధ్యా హారతి 6:30



నిమిషాలకు బాబా వారి దర్శనము 8గంటల నుండి 8:20 నిమిషాల వరకు శేజ్ హారతి నిర్వహించబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున గురు పౌర్ణమి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రలగుదురని కోరుచున్నామన్నారు. అలాగే వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు.

## కార్మిక సమస్యలపై అంగన్వాడి కార్యకర్తలు స్వచ్ఛభారత్ సిబ్బంది నిరసన ర్యాలీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** లేబర్ కోడ్స్ రద్దు, కార్మిక సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం దేశవ్యాప్త సమ్మె కార్యక్రమం బెలుగుప్పలో నిర్వహించారు. ఈ కార్యక్రమం సిఐటియు జిల్లా కార్యదర్శి శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయకుండా పార్లమెంట్లు అప్పుడే అమలు చేశారని ఈ అమలుపరిచిన దాన్ని ముందుకు సాగకుండా అడ్డుకోవాలని, మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక ధరల పెరిగాయని అంబానీకి, అదానికి ప్రభుత్వం అండగా ఉందని సంపదంత అంబాని, ఆదానికే చేరుతుందని కాబట్టి మోడీ ప్రభుత్వం మెడలు వంచి కార్మికుల సమస్య తీర్చుకోవాలన్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలంటే కార్మికులంతా ఐక్యమత్యంగా ఉండే సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల అధ్యక్షులు సత్యవతి సెక్టర్ లీడర్స్ మార్తమ్మ, చంద్రకళ, రామాంజనమ్మ, సుజాత స్వచ్ఛభారత్ సిబ్బంది బి చిన్న నారాయణస్వామి, ఎర్రి స్వామి, శ్రీరామ్ రెడ్డి, కార్మికులు శంకరయ్య, నాగరాజు, మోహన్, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, స్వచ్ఛభారత్ కార్మికులు శ్రీరామిరెడ్డి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నాగేపల్లిలో నెలకొన్న సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే కాలవ

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని నాగేపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను స్థానిక తెదేపా సీనియర్ నాయకుడు వెంకటేశులు గ్రామ ప్రజలు ఇంటింటి కార్యక్రమంలో ఎమ్మెల్యేకి శ్రీనివాసులకు నాగేపల్లి వెంకటేశులు గ్రామ పెద్దలు విన్నవించగా స్పందించినట్లు వాలం వెంకటేశులు తెలిపారు. నాగేపల్లి నుండి మాల్యంకు పోవు, బస్సు ఉదయం 8:30 నుండి సాయంకాలం 4.30 రావాలని బడి పిల్లల కోసం సమయా వేళలు పాటించాలని కోరారు. స్మశానం కి మట్టి వేయుట,



దోభిఘాట్ నిర్మించుట, వితంతువుల కు పింఛన్లు అందించాలని నాగేపల్లి నుండి హనుమాపురానికి రోడ్ నిర్మించాలని, ఆంజనేయులు స్వామి గుడిలో, పని చేసే పెద్ద ఎర్రి స్వామికి, రామాంజినమ్మకు జీతాలు, పెంచమని గ్రామ పెద్దలు, రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులకు విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## సిఐటియు ఆధ్వర్యంలో యాడికిలో సమ్మె

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం నందు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ప్రజా సంఘాలతో కలిసి కేంద్ర కార్మిక సంఘం పిలుపులో భాగంగా సమ్మె నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం




కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 చట్టాలను నాలుగు లేబర్ కోర్సుగా తేవడం వలన కార్మికులు తమ హక్కులతో పాటు కనీస వేతనాలు ఈఎస్ఐపిఈ వంటి వాటిని కోల్పోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని పలు డిమాండ్ల నెరవేర్చాల్సిందిగా కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26,000లు చెల్లించాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమానంగా సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని స్కీం వర్కర్లకు ఈఎస్ఐ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం ఆపాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అంగన్వాడి ఆశ హమాలీ కార్మికులు పిఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యూటీ సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం నుండి పలు సంఘాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బషీర్ అహమ్మద్, చేనేత సంఘ రాష్ట్ర కమిటీ మెంబర్ మోహన్, సివిల్ సప్లై హమాలి నాయకులు పెద్దిరాజు, పుల్లయ్య, బాలాంజనేయులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.




# గబ్బర్ సింగ్ శాఖలో.. 'గలీజు పనులు'

- ఉపాధి పనుల్లో అనధికారిక పెత్తనం..
- నార్పల హెచ్.ఎల్.సీ పనుల వద్ద సస్పెండ్ ఫీల్డ్ అసిస్టెంట్స్ పెత్తనం
- అయోమయంతో ఆందోళన బాటలో కూలీలు
- అన్నీ తెలిసినా ముఖ్యనేత మౌనం పై విమర్శలు
- సింగనమల వ్యాప్తంగా పలు మండలాల్లో రెచ్చిపోతున్న అనధికారిక ఫీల్డ్ అసిస్టెంట్లు



సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్

నిరుపేదలకు ఉపాధి కల్పించి కడుపు నింపాలనే లక్ష్యం తో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు నియోజకవర్గాలు, పలు గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. అయితే ప్రభుత్వాల లక్ష్యం ఉద్దేశం మంచిదే అయినప్పటికీ ఈ ఉపాధి పనుల్లో జరుగుతున్న అక్రమాలు అంతా ఇంతా కాదు ఏకంగా కొందరు ప్రజాప్రతినిధులు మండలాల వారీగా కొందరిని వారి అస్మదీయులను అనధికారిక ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఏర్పాటు చేసుకొని కొత్తరకం దందాకు తెర తీశారు. అసలు పనులు చేయడానికి చేతకాని వారిని, పనులు చేయలేని వారికీ కూడా జాబ్ కార్డులు ఇప్పించి, మరికొన్ని స్థానికంగా లేనివారివి సైతం ఎక్కించి మొత్తాలు కూలీలకు చెల్లించినట్లుగా డబ్బు డ్రా చేస్తున్నారు. ఈ అనధికారిక ఫీల్డ్ అసిస్టెంట్లు ఎవరు ఏర్పాటు చేసుకున్నారు అన్నది మాత్రం ఆ నియోజకవర్గ ముఖ్య నేతకే తెలియాల్సి ఉంది.

### ఉదాహరణకు మచ్చకు ఒకటి తీసుకుంటే...

సింగనమల నియోజకవర్గం నార్పల మండల పరిధిలో ఇటీవల ఉపాధి పనుల్లో అవినీతి ఆరోపణలు అధికంగా రావడంతో ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లను నాగమణి, కృష్ణమ్మ లను సస్పెండ్ చేశారు. ఆ స్థానంలో నూతన ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించారు. అయినప్పటికీ అక్కడి ఉపాధి పనుల్లో అవినీతి మాత్రం ఏ మాత్రం తగ్గడం లేదంటూ బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా .. పులసల నూతల గ్రామంలో కూలీల ఆందోళనలి నార్పల గ్రామ పంచాయతీ పులసల నూతల గ్రామం నందు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో గత వారంలో పని చేసిన.. పావని గ్రూప్ కు సంబందించిన కూలీల మస్టర్ ను కిట్టమ్మ, నాగమణి అనే మేట్లు.. పావని గ్రూప్ మస్టర్ ను చించివేయడం జరిగిందని మేట్ రామయ్య ఆవేదన వ్యక్తం చేశారు.. గత సోమవారం ఇదే విషయమై పులుసలనూతల గ్రామ సమీపంలో గల హెచ్ ఎల్ సి లో జరుగుతున్న పనుల వద్ద కూలీలు నిరసన కూడా వ్యక్తం చేశారని, మేట్లతో వాగ్వివాదం చేసుకున్నా విషయం కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఇలా సింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా పలు మండలాల్లో కొందరు స్థానిక రాజకీయ నాయకులు అనధికారిక ఫీల్డ్ అసిస్టెంట్లను అనధికారికంగానే కొనసాగిస్తూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు అవకతవకలకు పాల్పడుతున్నారని తెలిసింది. ఈ అనధికారిగా ఫీల్డ్ అసిస్టెంట్లు ఎవరు నియమించారు, వీరు తప్పుడు లెక్కలతో వసూలు చేస్తున్న లెక్క ఎవరి ఖాతాలోకి పోతుంది, ఈ అనధికారిక ఫీల్డ్ అసిస్టెంట్లు యదేచ్ఛగా గ్రామలలో తిరుగుతున్న మండల అధికారి ఏం చేస్తున్నారు అన్న మరిన్ని వివరాలు మరో కథనంలో మేజర్ న్యూస్ వివరించే ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికైనా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై క్షేత్రస్థాయిలో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సారించి ఆదిలోనే అవకతవకలకు చరమగీతం పాడాలని పలువురు కోరుతున్నారు.




# అవినీతిలో ఆ మేడం అనకొండ...

- -ఎక్సైజ్ శాఖలో ఎడాపెడా వసూళ్లు
- -ఒక్కో మద్యం షాపు నుంచి రూ.60వేలు
- -డాబాలు, బెల్టుషాపులు సైతం వదలని మేడం
- -ప్రతి నెలమధ్యం నుంచి రూ.20క్షలకుపైగా వసూళ్లు
- -ధర్మవరం నియోజకవర్గం ఎక్సైజ్ శాఖ తీరు ఇది

ధర్మవరం మేజర్ న్యూస్:

ధర్మవరం నియోజకవర్గంలో మద్యం షాపులు ఆశాఖకు కనక వర్షాలు కురిపిస్తున్నాయి. ఎక్సైజ్ శాఖలో అవకాశం వచ్చిందే తడువు వసూళ్లలో అనకొండనుమించి పోయింది ఆ మేడం. పైకి మాత్రం ఒక్క పైసా ఆదాయం లేదంటూ నటిస్తూనే అక్రమార్జనలో కోట్లకు పడగలెత్తేశారు. చిన్నషాపు నుంచి పెద్ద షాపు వరకు ఎవరిని వదలడంలేదు. అంతెందుకు నేరుగా వెళ్లి బెల్టుషాపులు నిర్వహిస్తామని లోపాయి కారీ ఒప్పందాన్ని కుదుర్చుకుంటే క్షణాల్లో అనధికార అనుమతులు అట్టే లబిస్తాయి. చివరికి మద్యంషాపుల సమీపంలోని గ్లాసులు స్నాక్స్ అమ్ముకునే వారిని కూడా వదలడం లేదు. ఈ లెక్కన ప్రతి నెల ఆ మేడం ఆదాయం 20 లక్షల పై మాటే. ఈ అక్రమార్జన లో క్రింది నుంచి పై స్థాయి వరకు వాటాల రూపంలో వెళుతుంటాయని ఆ శాఖలు పేర్కొంటున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖను తమ దరిదాపుల్లోకి రానివ్వకుండా ప్రభుత్వ అప్పటి పెద్దలు మద్యం కుంభకోణానికి ప్రస్తుతం అధికారం మారడంతో ప్రస్తుతం ఆ శాఖ అధికారులకు కల్పతడుగా మారింది. ధర్మవరం నియోజకవర్గం వ్యాప్తంగా దాదాపు 19 మద్యం షాపులుండగా ఒక్కొక్క షాపు 5 బెల్ట్ షాపులు చొప్పున ఆ మేడమే అనధికార అనుమతులు ఇచ్చిందని విశ్వసనీయ సమాచారం. వీటితోపాటు డాబాల నిర్వాహకులు నుంచి కూడా భారీ ఎత్తున అక్రమ వాసులకు ఒడిగట్టడంతో వారి అక్రమార్జన మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతోందని కొందరు మద్యం వ్యాపారులే బాహాటంగా వ్యక్తం చేస్తుండడం విశేషం.

### ప్రతి నెల అక్రమ వసూళ్లు రూ.20 లక్షల పై మాటే:

ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 19 మద్యం షాప్ లో నడుస్తుండగా వీటి ద్వారా 95 నుంచి 100 దాకా బెల్ట్ షాపులు అనధికారికంగా ఎక్సైజ్ శాఖ లోపాయి కారి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఇదే కాకుండా డాబాల నుంచి కూడా భారీ అక్రమార్జన కు ప్రేరేపిత ఐదేళ్ల తర్వాత కాసుల వర్షంతో మునిగి తేలుతున్నారు. ఒక్కో మద్యం షాపు నుంచి దాదాపు రూ.60,000 వేలు బెల్ట్ షాపు నుంచి రూ. 3000 నుంచి రూ.6000 వేలు రూపాయలు వరకు వసూలు చేస్తుండగా ఒక్కో డాబా నుంచి 20వేల రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇంకా ఎవరైనా మద్యం షాపు ప్రక్కన గ్లాసులు, స్నాక్స్ అమ్మకాల అయితే నెలవారి లంచాలు ఇవ్వాల్సిందే. అందుకు ఎవరైనా ససేమిరా అంటే కేసులు బనాయిస్తామని బ్లాక్మెయిల్ చేస్తారు. ఏమీ చేయలేక అడిగినంత ఇచ్చి అమ్మకాలు నిర్వహించుకునే పరిస్థితి. ఈ లెక్కన దాదాపు ఒక్క ధర్మవరం నియోజకవర్గం నుంచే 20 లక్షల రూపాయల దాకా ఆదాయం సమకూరుతోంది. ఇదేమని కొందరు మద్యం షాపు నిర్వాహకులు ప్రశ్నిస్తే ఇందులో మాకేం వస్తుందని పై స్థాయి వరకు పంపాలి ఇక్కడ మాత్రం నిందలు పడుతున్నామే కానీ మిగిలేది అంతంత మాత్రమేనంటూ నిట్టూర్పును వదులుతున్నారు.

### అక్రమార్జనలో పోలీస్ స్టేషన్లకు ప్రత్యేక వాటా:

మద్యం షాపుల ద్వారా కొన్ని స్థానిక పోలీస్ స్టేషన్లకు ప్రత్యేక వాటా అందుతోందని విశ్వసనీయ సమాచారం. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే మద్యం షాపుల ద్వారా నెలవారి మామూలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఒక్కో మద్యం షాపు నుంచి 15 వేల రూపాయలు అందుతుండగా నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపుల ముందు ఎవరైనా వ్యవహరిస్తే స్థానిక పోలీసులకు పండగే పండగ. లేనిపోని నిబంధనలు చూపుతో మద్యం ప్రియులను లేదా షాపు నిర్వాహకులను స్టేషన్కు వస్తే వారి జేబులు నింపితే కానీ బయటకు పంపించే పరిస్థితి కూడా స్థానిక పోలీసులలో లేకపోలేదు.

### ఆదాయం లేక అల్లాడుతున్నాం:

షాపు నిర్వాహకులు పోటీపడి మద్యం షాపులు దక్కించుకున్న సంతోషం, ఏర్పాటు మొదట్లో మా ఆశలు ఆవిరైపోయాయి. తగిన వ్యాపారం లేకపోవడంతో పాటు ప్రభుత్వం ఇచ్చే కమిషన్ ఏమాత్రం చాలడం లేదని నష్టాలలో నడిపే పరిస్థితి ఏర్పడుతోందని మద్యం షాపుల నిర్వాహకులు లబోదిబోమంటున్నారు. ప్రతి షాపు నుంచి 3 లక్షల వ్యాపారం అయితే తప్ప మాకు మిగులుబాటు ఉండదని అలా నడిచే దుకాణాలు నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడా లేవని నిర్వాహకులు చెబుతున్నారు. ప్రభుత్వం కమిషన్ రూపంలో ఇచ్చే 14% ఏమాత్రం సరిపోదని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారాలు లేక భారీగా నష్టపోయి చేసేది లేక కొందరైతే ఆ దుకాణాన్ని వదులుకొని మరొకరికి అప్పజెప్పారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్మవరం పట్టణంలో గతంలో 9 షాపులుండగా కొంతమేర వ్యాపారం జరిగేదని వాటిని 13 షాపులకు పెంచడం వల్ల వ్యాపారం పూర్తిగా తగ్గిపోయిందని నిర్వాహకులు చెబుతున్నారు.

### విచారణ చేసి చర్యలు తీసుకుంటాం

**నాగమద్దయ్య, అనంతపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్.**

ధర్మవరం నియోజకవర్గంలో మద్యం షాపులు, బెల్టు షాపులు, డాబాల వద్ద నుంచి అక్రమ వసూలు తమ దృష్టికి రాలేదు. అలా చేస్తున్నట్లు మా దృష్టికి వస్తే విచారణ చేసి చర్యలు చేపడతాం అని అన్నారు.

## 9వ వార్డులో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపాలిటీలో 9వ వార్డులోని శ్రీక%శీ%రపురం 71వ బూత్ లో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలతో వార్డ్ కౌన్సిలర్ దుర్గ మంజుల నవీన్ ఆధ్వర్యంలో టిడిపి సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం పరిపాలనపై అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ బీసీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ దుర్గ నవీన్, సీనియర్ నాయకులు వడ్డే ప్రసాద్, మాజీ కౌన్సిలర్ లింగప్ప, సునీల్, దుర్గ, నాని, బూత్ ఇంచార్జు శివ, గోవింద, మల్లికార్జున, సికిందర్, అశోక్, రఫిక్, భాష, అబ్దుల్, ఫైరోజ్, మహేష్, మల్లి, వెంకటేష్, షాకీర్, సురేంద్ర, మూర్తి పాల్గొన్నారు.

## సాంఘిక, బిసి సంక్షేమ వసతి గృహాలలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆకస్మిక తనిఖీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని గిల్డాఫ్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న జిల్లా సాంఘిక, సంక్షేమ ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ బాలికల, బీసీ సంక్షేమ బాలికల వసతి గృహాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లాలో వసతి గృహాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వసతి గృహాలలో పరిసరాలను, వంట గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు వసతి గృహాలలో అందుతున్న వసతులు, నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాలలో ఏ సమస్య ఉన్న జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ ,1098 చైల్డ్ హెల్ప్ లైన్ ను సంప్రదించాలని జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ అనంతపురము కార్యదర్శి ఎన్.రాజశేఖర్ వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు వసంత, అనిత, మాధవిలు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకలకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి రాక..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో జరిగే గురు పౌర్ణమి వేడుకలకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రానున్నట్టు జిల్లా కలెక్టర్ కార్యాల అధికారులు పేర్కొన్నారు. గురువారం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభా మందిరంలో జరిగే గురు పౌర్ణమి వేడుకలకు ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి విచ్చేస్తున్నట్టు పేర్కొన్నారు. బుధవారం రాత్రి 10 గంటలకు పుట్టపర్తి ప్రశాంతి నిలయం కు చేరుకుంటారన్నారు. గురువారం ఉదయం 8:30 గంటల నుంచి పదిన్నర గంటల వరకు ప్రశాంతి నిలయంలో జరిగే గురు పౌర్ణమి వేడుకలలో మంత్రి పాల్గొంటారన్నారు. 10:30 నుంచి మధ్యాహ్నం 1:45 వరకు విశ్రాంతి తీసుకుని రెండు గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర స్థాయి అధికారులచే జరిగే కరువు జిల్లాల సమీక్షలో పాల్గొంటారన్నారు. సమావేశం అనంతరం మూడున్నర గంటలకు స్థానికంగా ఓ ఫంక్షన్ హాల్ నందు స్థానిక రైతుల తో పాటు ఎస్ హెచ్ జి సంఘాలతో సమావేశం అవుతారని, కార్యక్రమం అనంతరం రహదారి మార్గం గుండా బెంగళూరుకు వెళ్తారన్నారు. కేంద్ర మంత్రి పర్యటనను పురస్కరించుకొని ప్రశాంతి నిలయంతో పాటు పట్టణంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేపట్టినట్టు అధికారం పేర్కొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకున్న తెలంగాణ ఆర్టీసీ ఎండి

### – స్వామి అమ్మవార్లకు ఆభరణాలు అందజేత

లేపాక్షి మేజర్ న్యూస్: ప్రపంచ ప్రసిద్ధి చెందిన.. లేపాక్షి లో వెలసిన శ్రీ వీరభద్ర స్వామి, దుర్గాదేవి అమ్మవారి ఆలయాన్ని బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి సజ్జనార్ సతీ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. సజ్జనార్ దంపతులు స్వామివారి అభిషేక సేవలో పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు. సందర్భంగా స్వామివారికి బంగారం మీసాలు, బంగారు విభూది పొట్టు గ్రామ్ 26. 030 మిల్లి, దుర్గమ్మ అమ్మవారికి మాంగళ్యం 22.790 గ్రాములు, ముక్కు పుడకను సమర్పించారు. సజనార్ దంపతులకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.హెచ్. నరసింహ మూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్, ఆలయ మర్యాదలతో వారిని ఘనంగా సత్కరించారు. ఆపై తీర్థ ప్రసాదాలను సైతం అందజేశారు.




## అత్యవసర వైద్య విభాగంలో మెరుగైన వైద్య సేవలు

### – రోజుకు లక్ష వ్యయం చేసే ఇంజక్షన్ వేసి వైద్య సేవలు – కడప జిల్లాకు చెందిన రోగికి చేరువ చేసిన వైద్యం

### – ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం చొరవతో మెరుగైన వైద్యం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యవసర వైద్య విభాగంలో మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అత్యవసర వైద్య విభాగానికి సంబంధించిన వైద్యులు ప్రత్యేక కృషి చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం నేతృత్వంలో మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా అత్యవసర వైద్య విభాగం లోని వైద్య బృందం డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ నూరుల్లా ఖాన్ డాక్టర్ మహేష్ డాక్టర్ మనోహర్ రెడ్డి నేతృత్వంలో బుధవారం ప్రత్యేకంగా వైద్యాన్ని అందించారు. కడప జిల్లాలోని లింగాల మండలానికి చెందిన కృష్ణయ్య అనే వ్యక్తికి జీబీ సిండ్రోమ్ అనే వ్యాధి వచ్చి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకున్నారు. ఇతని పరిస్థితి విషమంగా ఉండడంతో వారి కుటుంబ సభ్యులు తొలుత ఇతనిని బెంగుళూరులోని సెయింంంంట్ జోన్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఒక రోజుకు లక్ష రూపాయల ఖర్చు అవుతుందని తెలపడంతో ఒకరోజు వైద్యాన్ని అందించుకుని తిరిగి వెళ్ళిపోదామని అనుకున్నారు. కానీ అనంతపురంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని తెలుసుకొని ఇక్కడికి చేరుకున్నారు. దీంతో వైద్య బృందం ఇమ్యునో గ్లోబలిన్ ఇంజక్షన్ ద్వారా ప్రాణాన్ని రక్షించేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారు. వీటి వ్యయం ప్రతిరోజు లక్ష రూపాయలు అవుతున్న నేపథ్యంలో రోజుకు లక్ష రూపాయల




చొప్పున ఐదు రోజులపాటు మొత్తం వ్యయాన్ని భరించాల్సి ఉంటుంది. దీంతో వైద్యులు ప్రత్యేక చొరవతో మెరుగైన వైద్యాన్ని అందించాలని కృషి చేసి ఆయనకు వైద్యాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. దీంతో తొలిరోజు ఇంజక్షన్ వేసి మరో నాలుగు రోజులపాటు వైద్యాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు వెల్లడించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి నేతృత్వంలో రోగులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించడంలో తమ వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పురపాలక సంఘం పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు సేవలు వేగంగా అందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పురపాలక సంఘం మంత్రి పి నారాయణ, హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్, నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్పీలకు ట్యాబుల పంపిణీ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మరియు కేంద్ర సేవలను, పథకాలను వేగంగా మహిళలకు అందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ విధానానికి అడుగులు వేస్తుందనీ అన్నారు. అందులో భాగంగా హిందూపురం పురపాలక సంఘంలోని 2680 సంఘాలు ఉండగా 81 ఎస్ఎల్ఎఫ్ లకు 81 మంది ఎస్.ఎల్.ఎఫ్. ఆర్.పి.లు మరియు రెండు పట్టణ సమాఖ్యలు మొత్తం 83 మంది మెప్మా పరిధిలో సమాఖ్యల రిసోర్స్ పర్సన్ లు వివరాలను చరవానిలో పొందుపరిచేవారు. బ్యాంకు ఋణాలు, సంఘ సభ్యుల



ముఖ అథారిటితో (ఫేస్ అటెండెన్స్) ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్, ఋణాల వివరాల లావాదేవీలు అప్పటికప్పుడు తీసుకొనే నిర్ణయాలకు అనుగుణంగా ప్రభుత్వం అందించిన ట్యాబ్ ల ద్వారా అనుసందానము చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంజలి రెడ్డి, సునీత, నాగేంద్రమ్మ, రహమత్ బీ, నాగమణి, ఆయుబ్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, డైమండ్ బాబా, హనుమంతు, అంజి, ఇలియాజ్, శశికళ, మెప్మా టీఎంసీ గంగులయ్య, టి.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, మెప్మా సిబ్బంది సీఓలు ఆర్పీలు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు మెగా పీటీఎం2.0లో పాల్గొనాలి

### – ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తెస్తోందని.. అందులో భాగంగా నిర్వహించే మెగా పీటీఎం2.0 కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్, ఎస్ఎస్ఏ పీఓ శైలజ ఇతర అధికారులు ఎమ్మెల్యే సునీతను అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా కలిశారు. మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ కు ఆహ్వానం పలికారు. అలాగే గ్రీన్ పాస్ పోర్టులను ఆవిష్కరించారు. గురువారం రోజు చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. మెగా పీటీఎం2.0ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని.. ఎక్కడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనే లక్ష్యంతో, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం నెలకొల్పడానికి మెగా పీటీఎం కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రాథమిక పాఠశాలల నుంచి జూనియర్ కళాశాలల వరకు పండగ వాతావరణంలో ఈ సమావేశాలు ఉంటాయన్నారు. ఇతర పనులు ఉన్నాయని.. తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి గైర్హాజరు కావద్దన్నారు. ఇక్కడ మీ పిల్లలకు సంబంధించిన అనేక విషయాలు, ప్రభుత్వం విద్యా పరంగా చేస్తున్న కార్యక్రమాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. మీ పిల్లల భవిష్యత్ కోసం ఒక్కరోజు సమయం కేటాయించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ముఖ్యమైన కార్యక్రమంలో తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## చౌటకుంటపల్లి పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఉపకరణాలు వితరణ

నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ గ్రామానికి చెందిన తలమర్ల సరస్వతమ్మ ఒకటవ వర్ధంతి సందర్భంగా చౌటకుంటపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, వాటర్ బాటిల్, పెన్నులు, ఇతర విద్యా సామాగ్రిని బుధవారం పౌరకల రమణ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగానే వారు మాట్లాడుతూ సరస్వతమ్మ మా మధ్య లేకపోయినా ఆమె జ్ఞాపకాలు మాకు ఉంటాయన్నారు. అందుకోసం



ఆమె జ్ఞాపకార్థం పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో రమణ కుటుంబ సభ్యుల వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రామగిరిలో జోరందుకున్న డోర్ టు డోర్ కార్యక్రమం



**రామగిరి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మన ప్రియతమ నాయకురాలు రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం సుపరిపాలన తొలి అడుగులో భాగంగా ఈరోజు రామగిరి గ్రామపంచాయతీ 227వ బూత్ పరిధిలోని రామగిరి బీసీ ఎస్సీ కాలనీలో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ నుంచి వచ్చే సంక్షేమ పథకాలు మరియు సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే ప్రజల నుంచి వచ్చే స్పందన మరియు వినతులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ కో కన్వీనర్లు గంగిరెడ్డి, వడ్డే నాగరాజు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు హెచ్. శేఖర, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఎస్. క్రాంతి, యూనిట్ కో కన్వీనర్ గణేష్, కంది బేదల సురేష్, గద్దె అక్కులప్ప, స్టోర్ డీలర్ నరసయ్య, కమాలుద్దీన్, మాజీ ఎంపీటీసీ సుబ్బారాయుడు, కంది బేదలు ముత్యాలప్ప , చల్లగుండ్ల ముత్యాలప్ప , కానగలకుంట ముత్యాలప్ప, కందిబేద శ్రీనివాసులు, కంది బేదలు ఆంజనేయులు, గొల్ల అనిల్ కుమార్, కంది బేదలు సంజీవ్, గొల్ల రాజేష్, ముంత రాజు, కె. రాజా, దూదేకుల బుడ్డన్న, కామిలికొండ అక్కులప్ప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మరూరు, బుక్కచెర్ల పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షుల ఎన్నిక

**-అధ్యక్షులుగా మరూరు గోనుగుంట్ల గోపాల్ , బ్రహ్మానందరెడ్డి**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండలంలోని మరూరు పిఏసిఎస్ సొసైటీ అధ్యక్షులుగా మరూరు గోనుగుంట్ల గోపాల్ , బుక్కచెర్ల పిఏసిఎస్ సొసైటీ అధ్యక్షులుగా బ్రహ్మానందరెడ్డి నియమితులయ్యారు . బుధవారం నూతనంగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షులు ఎమ్మెల్యే పరిటాల సునీతను , ధర్మవరం ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ తెదేపా పార్టీ కోసం కృషి చేసిన వారిని నాయకులను కార్యకర్తలను గుర్తించుకొని వారికి పార్టీలో ప్రాధాన్యత ఇచ్చి పదవులు ఇస్తున్నామని తెలిపారు. రైతులకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నూతన సొసైటీ అధ్య క్షులు సేవలు అందించాలని ఆమె వారికి సూచించారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప ,ప్రధాన కార్య దర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ సుధా కర్ నాయుడు ,వైస్ చైర్మన్ కృష్ణ , గంగలకుంట రమణ , మాజీ కన్వీనర్ గుజ్జల నారాయణస్వామి , కేశవ ,ఎంపీటీసీ జాఫర్ ,డిష్ నారాయణస్వామి , ఉమాపతి , పాలచర్ల ముత్యాలు ,భోగినేపల్లి రాము, తలారి శివ ,సూరి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలసముద్రం సింగిలివిండో చైర్మన్ నియామకం

**బెల్లాల చెరువు చంద్రను ఘనంగా సన్మానించిన నాయకులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం పాలసముద్రం సింగిల్ విండో చైర్మన్ గా బెల్లాల చెరువు (చంద్ర ) జయచంద్రను నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు అందినట్లు ఆయన తెలిపారు. పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్ష పదవి సుమారు 18ఏళ్లు, వైకాపా కాంగ్రెస్ వారే కొనసాగిన నేపథ్యంలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకీ రావడంతో ఈ సారి తెదేపాకు అవకాశం లభించడంతో కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సభ్యులుగా వడిగేపల్లి పంచాయతీకి చెందిన సాలెప్ప, మల్లా పల్లి పంచాయతీకి చెందిన సరస్వతమ్మలను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు హిందూపురం డివిజినల్ సహకారశాఖ కార్యాలయం నుంచి ఆదేశాలు అందినట్లు ఆయన వివరించారు. పాలస ముద్రం సింగిల్ విండో అధ్యక్షులుగా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వాల్మీకి సాధికారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెల్లాల చెరువు చంద్రకు సింగిల్ విండో చైర్మన్ పదవి కేటాయించడం పట్ల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ శంకర్, మనోహర్, నరసింహామూర్తి, మైనార్టీ నాయ కులు అజముతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# పంటల బీమాకు నమోదు చేసుకోండి : ఏఓ మంజునాథ్



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దనకుంట మరియు అమరాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు. వేరుశనగను జులై నెల ఆఖరు వరకు సాగు చేయవచ్చని తెలిపారు. మంచి పదునైన వర్షం పడితేనే విత్తనం వేసుకోవాల్సన్నారు. అరకొర తేమకు విత్తుకుంటే మొలకశాతం తగ్గుతుందనారు. అలాగే పంటల భీమపై రైతులకు అవగాహన కల్పించారు. సత్య సాయి జిల్లాలో వాతావరణ ఆధారిత భీమా లో వేరుశనగ, ప్రత్తి, దానిమ్మ, టమోటా మరియు చీనీ పంటలు అమలవుతున్నట్లు తెలిపారు. బ్యాంకులో పంట రుణాలు తెసుకున్న వారు జులై 15 వ తేదీలోపు బ్యాంకులను సంప్రదించి పంటల భీమా చేసుకోవాలన్నారు. పంట రుణాలు తెసుకొని వారు మీ సేవాలో కానీ నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ నమోదు చేసుకోవచ్చునారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా కింద జిల్లా యూనిట్ గా రాగి, ఆముదం మండల స్థాయి యూనిట్ గా వరి మరియు మొక్కజొన్న, గ్రామ స్థాయి యూనిట్ గా కంది పంటను పరిగణించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ పథకానీ అమలు చేస్తున్నారు. ఈ అవకాశాన్ని రైతులు మరియు కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంట ప్రీమియం %-% ఎకరాకు (రూ.) భీమా మొత్తం %-% ఏకరాకు (రూ.) ఆఖరు తేదీ పంట ప్రీమియం ఈ విధంగా వివరాలతో వేరుశనగ పంటకు చెల్లించవలసిన మొత్తం రూ 648/- నష్టపరిహారానికి సంవత్సరం క్లెయిమ్ 32000/- చివరి తేదీ జులై 15 వరకు. ప్రత్తి పంటకు చెల్లించవలసిన ప్రీమియం రూ 1923/- సంవత్సరం నష్టపరిహారం రూ38000/- చివరి తేదీ జులై 15. దానిమ్మ కు చెల్లించవలసిన ప్రీమియం మొత్తం రూ 3796/- సంవత్సరం నష్టపరిహారం రూ 75000/- చివరి తేదీ జులై 15. టమోటా పంటకు చెల్లించవలసిన ప్రీమియం రూ 1619/- సంవత్సరం నష్టపరిహారం రూ 32000/- ఎవరి తేదీ జులై 15. బత్తాయి పంటకు చెల్లించవలసిన ప్రీమియం రూ 2783/- సంవత్సరానికి నష్టపరిహారం రూ55000/- చివరి తేదీ జులై 15. వరి పంటకు చెల్లించవలసిన ప్రీమియం రూ 200/- సంవత్సరానికి నష్టపరిహారం రూ 40000/- చివరి తేదీ ఆగస్టు 15. మొక్కజొన్న పంటకు చెల్లించవలసిన ప్రీమియం రూ 165/- సంవత్సరానికి నష్టపరిహారం రూ 33000/- చివరి తేదీ జులై 31. కందుల పంటకు సంవత్సరానికి చెల్లించవలసిన ప్రీమియం రూ 102/- సంవత్సరానికి నష్టపరిహారం రూ 20000/- చివరి తేదీ జులై 31. రాగులు పంటకు చెల్లించవలసిన ప్రీమియం రూ 100/- సంవత్సరానికి నష్టపరిహారం రూ 20000/- చివరి తేదీ జులై 31 నగ రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు ఏవో మంజునాద్ తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలనే మెగా పేరెంట్స్ మీటింగ్..

**-ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**



**రామగిరి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి ,విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని లక్ష్యంతోనే నేడు ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరుగుతుందని కావున మండల పరిధిలో ఉన్న పాఠశాల నందు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు వారి పిల్లలు చదువుతున్న పాఠశాలలో పాల్గొనేలా చూడాలని రాప్తాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సూచించారు.

# ఆశా వర్కర్ల, అంగన్వాడి వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసిన ఆశ వర్కర్ల యూనియన్**



**రామగిరి మేజర్ న్యూస్** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాప్తాడు సిఐటియు సెక్రెటరీ లింగన్న ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రామగిరి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బందికి తమ సమస్యలను గూర్చి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లింగన్న మాట్లాడుతూ ఆశా వర్కర్లు చాలీచాలని జీతాలతో చాలా ఇబ్బందులు పడుతున్నాయని వారికి కనీస వేతనం ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశలుగా మార్పు చేయాలని, నియామకాలను ప్రభుత్వమే చేపట్టాలని, చట్టబద్ధమైన సౌకర్యాలను ఆశా వర్కర్లకు కల్పించాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ నియామకానికి ఇంటర్వ్యూలు



**తాడిమర్రి,మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశవర్కర్ల పోస్టులకు బుధవారం ఇంటర్వులు నిర్వహించ డంజరి గిందిని డాక్టర్ హరిత తెలిపారు.అగ్రహారం సచివాలయం పరిధిలోగల ఆత్మకూరు గ్రామానికి ఆశవర్కరపోస్టుకు ముగ్గురిని ఎంపికచేసి జిల్లావైద్యారోగ్యాశాఖ కార్య లయా నికి పంపించడంజరిగిందిన్నారు,ఇందులో ఒక్కరిని ఎంపికచేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపుతారు.రాత పరీక్ష ఇంటర్వ్యూ డాక్టర్ హరిత చేసారు, ఇందులో సిహెచ్ఓ లలితకుమారి పిహెచ్ఎన్ లక్ష్మిదేవి హెల్త్ సూపర్వైజర్ రాంకుమార్ మరియు ఏఎన్ఎం లక్ష్మి కాంతమ్మ పాల్గొన్నారు. ఈ పోస్టులను అధికారికంగా జిల్లా ఆరోగ్య శాఖధికారి త్వరలో ప్రకటిస్తారని డాక్టర్ హరిత తెలిపారు.

# జాబ్ మేళా లో 42 మందికి ఉద్యోగాలు



**తాడిమర్రి,మేజర్ న్యూస్ :** కడప జిల్లా పులి వెందులకు చెందిన ఆది త్యబిర్లా గార్మెంట్స్ లిమి టెడ్ వారు బుధవారం తాడిమర్రి వెలుగు ఆఫీస్ లో నిర్వహించిన జాబ్ మేళాలో పలువురికి ఉద్యోగాలు ఇచ్చినట్లు నియామక అధికారి కిరణ్ తెలిపారు ఈ కంపెనీలో పని చేయుటకు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు మహిళలకు నియామకాలు చేయడానికి బుధవారం ఇంటర్వ్యూ కొనసాగించారు ఇందులో 52 మంది మహిళలు పాల్గొనగా 42 మందికి అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు వీరందరికీ త్వరలోనే నియామకాలఉత్తర్వులు అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో తాడి మర్రివెలుగు కార్యాలయం సిబ్బంది ఏపీఎం,సీసీలు,కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

# 2586 కర్ణాటక మద్యం ప్యాకెట్లు ధ్వంసం

**అమరాపురం మేజర్ న్యూస్ :** స్థానిక పోలీస్ స్టేషన్లు సంబంధించిన 65 ఎక్సైజ్ కేసులలో సీజ్ చేయబడిన మద్యం ప్రాపర్టీని బుధవారం పుట్టపర్తి జిల్లా కేంద్రంలోని రాజశ్రీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరెంట్ వారి సమక్షంలో సుమారు 254.07 లీటర్ల మద్యం సుమారు 2586 కర్ణాటక మద్యం ప్లాస్టిక్ ప్యాకెట్లు మరియు బీర్ బాటిల్స్ లను ట్రాక్టర్ సహాయంతో ధ్వంసం చేసినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏ ఎస్ఐ రామాంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు.

# ఆర్టీసీ ఎండి సజ్జనార్ దంపతులను సన్మానించిన లేపాక్షి ఆలయ చైర్మన్



లేపాక్షి ,మేజర్ న్యూస్: మండల కేంద్రంలో వెలసిన.. ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ దుర్గా వీరభద్ర స్వామి వారి ఆలయాన్ని తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ దంపతులు పెళ్లి రోజు సందర్భంగా ఇష్ట దైవం లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్ర స్వామి ఆలయానికి విచ్చేశారు. స్వామి వారి దర్శనానికి విచ్చేసిన సజ్జనార్ దంపతులకు లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమనందన్ ప్రత్యేక చొరవతో, ఈఓ నరసింహ మూర్తి , ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతిం చి, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం ఆలయ చైర్మన్ కరణం రమనందన్ మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్ లేపాక్షి ఆలయానికి సేవా కార్యక్రమం లో భాగంగా ఎంతో కృషి చేశారని, అయన సేవలు ఎల్లవేళలా ఇలాగే ఉండాలని తెలియజేశారు. పెద్దలు ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ లేపాక్షి ఆలయ చైర్మన్ రమనందన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు తెలుసుకొని మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

# మున్సిపల్ కార్మికులకు నియామక పత్రాలు అందజేత



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీలో పనిచేస్తూ ఐదు సంవత్సరాల క్రితం మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ద్వారా కారుణ్య నియామకాల పత్రాలను ఆప్కాస్ సంస్థ ద్వారా అందజేశారు. బుధవారం పుట్టపర్తి లోనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ 5 మంది కార్మికులకు నియామక పత్రాలను అందజేశారు. కారుణ్య నియామకం కింద లక్ష్మీదేవి, నాగలక్ష్మి, శివ లీల, సాయి కృష్ణ, రామాంజనేయులు కు ఒప్పంద ఉద్యోగ నియామక పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు.

# దేశానికి తలమానికంగా సుపరిపాలన



పరిగి మేజర్ న్యూస్:దేశానికి తలమానికంగా నిలిచే సుపరిపాలన అందించటమే ఏకైక కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి అన్నారు.కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరిం చుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ శాఖ జౌళిశాఖ మంత్రి సవిత ఆదేశాల మేరకు పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం ప్రవీణ్ రెడ్డి సోమప్ప గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి మారుతి ప్రసాద్ తిలక్ మహేశ్వరరావు బాలాజీ అడివన్న ధనాపురం రమేష్ బాబు జులారెడ్డి తదితరులు పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన సూపర్ సిక్స్ పథకాల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు.

# రూ.2 లక్షల చెక్కు అందజేసిన అన్నదాన కమిటీ సభ్యులు



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి వీరభద్ర స్వామి, దుర్గాదేవి దేవాలయానికి మహా శివ రాత్రి ఉత్సవాలు సమ యంలో ఉత్స వాల నిర్వహణకు మూడు లక్షల రూపా యలు అందజేస్తామని అన్నదాన కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు. అయితే శివపార్వతుల పూల పల్లకి లక్ష రూపాయలు గతంలోనే అందజేసినట్లు అన్నదాన కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే దేవాలయంలో నిర్వహించే పూజలకు దూప ,దీప, నైవేద్యం కింద మరో రెండు లక్షలు రూపాయలు బుధవారం ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరసింహ మూర్తికి వీరభద్ర ఆలయం పేరు మీద చెక్కు అందజేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా దేవాలయ పూజలు, సహాయ సహకారాలు అందిస్తామని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు, దేవదాయ ,ధర్మదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పలు కుటుంబాలను బుధవారం పరామర్శించారు. పుట్టపర్తి మండల పరిధిలోని పైపల్లి, కురవ నంజుండప్ప మృతి చెందిన విషయం తెలుసుకొని గ్రామానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీడిపల్లి నరసింహులు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్ని విధాల ఆదుకుంటామని అధైర్య పడరాదని హామీ ఇచ్చారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వడ్డీ మధు ను పరామర్శించి ధైర్యం చెప్పారు. వైఎస్ఆర్సిపి నాయకుడు సోమశేఖర్ తండ్రి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. బత్తలపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు నారాయణరెడ్డి, జయరాం నాయక్ భార్య సాయి లీల బాయ్ లను పరామర్శించారు. అనంతరం పెడపల్లి ఎస్సీ కాలనీలో రామచంద్ర, షేక్ మొహమ్మద్ బాషా భార్య హసీనా ,షేక్ బుడ్డు షాబ్, ప్రసాద్ కుమార్తె ధరణి లను పరామర్శించి, అధైర్య పడరాదని ఆరోగ్యాన్ని బాగా చూసుకోవాలని సూచించారు. అనంతరం గంగిరెడ్డిపల్లి గంగాధర్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఎంపీపీ ఏవి రమణారెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్, ఈశ్వరయ్య, గంగిరెడ్డిపల్లి సర్పంచ్, మాజీ మండల కన్వీనర్ గంగాధర్, తిరుపాల్ నాయక్, వైఎస్ఆర్సిపి నాయకులు సతీష్ రెడ్డి, పుట్టపర్తి టౌన్ కన్వీనర్ రవి నాయక్, ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# 23వ వార్డులో సుపరిపాలనపై ఇంటింటా ప్రచార కార్యక్రమం



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలో సంక్షేమ పథకాల అమలు, చేసిన అభివృద్ధి పై కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేంకు బుధవారం 23వ వార్డులో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని వాటి ఇంచార్జ్ ఎన్ ఇనాయత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జ్ అజి ముల్లా, నాయకులు ఫారుక్, కమిటీ సభ్యులు ఆరిఫ్, వస్తాద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె విజయవంతం



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి , సిఐటియు మండల కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు మద్దిలేటి, అంగన్వాడి యూనియన్ నాయకురాళ్లు నాగరాణి, భాగ్యలక్ష్మి , ఆశ యూనియన్ నాయకురాల్లో కామాక్షి,ఐకెపి మండల అధ్యక్షుడు శివకుమార్, హమాలీ యూనియన్ నాయకులు వీర సిపిఎం నాయకులు గొడ్డలి రాయుడుతదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం అమలు చేయాలని కార్మికుల నిరసన

తలుపుల, మేజర్ న్యూస్: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులు అంగన్వాడి, ఆశా, పారిశుద్ధ్య కార్మికులు బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్ మీదుగా బస్టాండ్ ప్రాంతానికి చేరుకొని మానవహారంగా ఏర్పడ్డారు. సీఐటీయూ నాయకులు మహబూబ్ బాషా,అంగన్వాడీ యూనియన్ నాయకురాలు సుశీల, ఆశ యూనియన్ నాయకురాలు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ పనికి తగ్గ వేతనం కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును మార్చుకోవాలన్నారు. లేబర్ కోడ్ ను రద్దు చేసి కార్మిక చట్టాలు సాగించాలన్నారు. కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారం చేపట్టిందని కార్మికులు ఏ మాత్రం లబ్ధి చేకూరలేదని ఆగ్రహించారు.కార్పొరేట్ ఎజెండాను కార్మికుల హక్కులను అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్వాడి నాయకురాలు సుశీల, ఆశా వర్కర్లు యూనియన్ మహబూబ్ బీ, అంగన్వాడి, ఆశ, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

కదిరి, మేజర్ న్యూస్ : కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం కదిరి పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి బంగ్లా నుండి కాలేజీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఇందిరాగాంధీ సర్కిల్ మీదుగా కార్మికులు కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలు సవరించి నాలుగు లేబర్ కోడ్ లు మార్చి కార్మిక హక్కులను కాల రాస్తుందన్నారు. పని గంటలు పెంచడం కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచిపెడు తుందన్నారు. ఇప్పటి కైనా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, స్కీం వర్కర్లకు శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.ఎల్




నరసింహులు, సాంబశివ, జగన్మోహన్, ముస్తాక్ అలీ, రామ్మోహన్, బాబ్జాన్, ఆంజనేయులు, అంగన్వాడి యూనియన్ నాయకులు మాబున్నీస, లక్ష్మీదేవి, సుజాత, సువర్ణ, రామలక్ష్మమ్మ, శారద, భాగ్యమ్మ, చంద్రకళ, ఆశా యూనియన్ నాయకులు, అంజినమ్మ, రమాదేవి, గాయత్రి, గంగులమ్మ, మున్సిపల్ యూనియన్ నాయకులు తిరుపాల్, బాలకృష్ణ, జనార్ధన, రైతు సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి, రఫీ, ఉదయ్, మహిళా సంఘం నాయకులు కాంతమ్మ, భారతి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

## – పోలీసులు అప్రమత్తంగా ఉండాలి – పోలీసులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ వి.రత్న

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువుకు ఈనెల 10 న ( గురువారం) మెగా పేరెంట్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కొత్త చెరువులోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు ఈ నేపథ్యంలో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసులకు జిల్లా ఎస్పీ వి.రత్న జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణంలో బుధవారం బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...సత్యసాయి ఎయిర్పోర్ట్ నుండి కొత్తచెరువు పట్టణంలో ముఖ్యమంత్రి, మరియు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటించే రూట్, రూఫ్ – టాప్ ప్రాంతాలలో, సిఎం కాన్వాయ్, సభా ప్రాంగణం , జూనియర్ కళాశాల మరియు బాలుర, బాలికల పాఠశాలల్లో



జరిగే కార్యక్రమాలు తదితర ప్రాంతాలలో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, ఇలియాజ్ అహ్మద్, డీఎస్పీలు విజయకుమార్, నరసింగప్ప, శివన్నారాయణ స్వామి కె.వి మహేష్, హేమంత్ కుమార్, మహబూబ్ బాషా, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు వివిధ జిల్లాల నుంచి వచ్చిన సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత.. ముగ్గురుపై కేసు నమోదు

## – ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య

హిందూపురం మేజర్ న్యూస్: – ఉమ్మడి అనంతపురం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి. నాగమద్దయ్య ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హిందూపురం స్టేషన్ పరిధి లోని వివిధ ప్రాంతాలలో కల్తీ కల్లు తయారు చేస్తున్న అదే విధంగా కర్ణాటక అక్రమ మద్యం నిలువ ఉంచుకొని అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని మూడు కేసులు నమోదు చేసి రిమాండ్ పంపినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎన్.లక్ష్మీ దుర్గయ్య ఓ ప్రకటన విడుదల చేశారు. సీఐ తెలిపిన వివరాలు స్టేషన్ పరిధిలోని మేలాపురం క్రాస్ నందు దాసరి భరత్ కుమార్ అను వ్యక్తి నుండి బెంగుళూరు విస్కీ (180 మిల్లీ) 60 మద్యం బాటిల్స్ ను కలిగి ఉండగాను, లేపాక్షి మండలం నందు గంగప్ప నుండి 06 లీటర్ల కల్తీ కల్లు సొంతంగా తయారు చేసి అమ్ముతుండగాను,చంద్ర శేఖర్ అను వ్యక్తి వద్ద 10 మద్యం బాటిల్స్ కలిగి ఉండగా ముగ్గురు వ్యక్తుల మీద మూడు కేసులు నమోదు చేసి రిమాండకు పంపడమైనది అన్నారు. అదేవిధంగా కల్తీ కల్లు కలిగి



ఉన్నా,అమ్మినా,తయారు చేసిన కఠిన చెర్యలు తీసుకోబడునని, అలాగే బెల్టు దుకాణలకు మద్యం సరఫరా చేయరాదని పేర్కొనడమైనది. ఈ కార్యక్రమం నందు ఎస్ఐలు పృథ్వీ,ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ, వెంకటేష్, రమణ,సతీష్, కానిస్టేబుల్స్ అంజి, సురేష్, రవీంద్ర, కుమార్, రంగదామా, శివ, సుధాకర్ రెడ్డి, ఉష్మాన్, విశాలాక్షి పాల్గొనడమైనది.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు
















# కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను రద్దు చేయాలి

- చేతివృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షుడు జింక చలపతి
- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు



**ధర్మవరం మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను రద్దు చేయాలని, చేతి వృత్తిదారుల సంఘం, సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ దేశవ్యాప్తంగా చేపట్టిన కార్మిక సమ్మెలో భాగంగా బుధవారం ధర్మవరం పట్టణంలో సమ్మె నిర్వహించారు. సందర్భంగా వృత్తికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా తెచ్చి కార్మికులకు పనిగంటలను పెంచుతున్నదని వెంటనే వీటిని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని, కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు కలిసి సంయుక్తంగా దేశ వ్యాప్త సమ్మెకు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు ధర్మవరం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడగ వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, చెన్నంపల్లి శ్రీనివాసులు, మీటర్ రీడర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్, నియోజకవర్గ కార్యదర్శి దస్తగిరి, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, గోవిందరా జులు, లక్ష్మీనా రాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజు ద్దీన్,మరియు కార్మికులు రామకృష్ణ,సుబ్బు, మసూద్, సురేంద్ర, ఓబులేసు, చిన్న, జనార్ధన్, మహిళా సమాఖ్య లీడర్స్ లలిత మ్మ,లింగమ్మ పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలంటూ తాడిమర్రిలో ధర్నా..



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** కార్మికుల హక్కులను కాలరాయడానికి లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని కేంద్ర ప్రభుత్వం ఆటలు సాగనివ్వమని తాడిమర్రి మండలం సిఐటియు కన్వీనర్ నారాయణ అన్నారు. దేశవ్యాప్త కార్మిక సమ్మె కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ సిఐటియు పిలుపుమేరకు తాడిమర్రిలో బుధవారం ధర్నా నిర్వహించారు, బస్టాండ్ లో జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వేతనాల కోడు అమలు జరిగితే మొదటిగా వేతనాలు చెల్లింపు చట్టం 1936 కనీస వేతనాలు చట్టం 1948 బోనాలు చెల్లింపు చట్టం 1965 సమాన పనికి సమాన వేతనం 1961 ఈ నాలుగు చట్టాలు రద్దు అవుతాయని తద్వారా కార్మికుల జీవితం అగమ్య గోచరంగా ఉంటుందన్నారు. పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది మరవ పల్లి రామ్మోహన్, వేణు, బాల ఓబులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొనే అనాలోచిత నిర్ణయాల వల్ల కొన్ని లక్షల కుటుంబాలు వీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు, కేంద్ర ప్రభుత్వం చేపట్టే ఇటువంటి నిర్ణయాలు కనీసం కార్మికులతో చర్చించకుండా ఏకపక్షంగా అమలు చేయడం సరికాదన్నారు వృత్తిపరమైన భద్రత ఆరోగ్యము పని పరిస్థితుల కోడు అమలులోకి వస్తే 13 చట్టాలు రద్దు అవుతాయన్నారు,ఫ్యాక్టరీ చట్టం 1948 ప్లాంటేషన్ లేబర్ చట్టం 1951 వర్కింగ్ జర్నలిస్టు ఇతర న్యూస్ పేపర్ల చట్టం 1955 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం 1979 సినీ కార్మికుల చట్టం 1981 బిల్డింగు ఇతర నిర్మాణ కార్మికుల చట్టం 1996 ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కుటుంబాలకు జీవన నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు,ఇటువంటి చట్టాలను తీసుకు రాకూడదని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు సత్యసాయి కార్మికులు పోస్టల్ డిపార్ట్మెంట్ ఆశా వర్కర్లు రిక్షా కార్మికులు రైతు కార్మికులు తదితర దాదాపు 200 మంది ధర్నాలో పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సిపిఐ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పేద, కార్మిక, కర్షకులకు ఏ సమస్య వచ్చినా ... ఎల్లప్పుడు పోరాడే ఏకైక పార్టీ సిపిఐని ఆ పార్టీ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ సదాశివన్ కాలనీ నాలుగో మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు కూడు, గూడు, గుడ్డ అందాలనే లక్ష్యంగా సిపిఐ ఆవిర్భావం నుంచి పోరాటాలు చేస్తుందన్నారు. సిపిఐ ఏర్పడిన వందేళ్ల చరిత్రలో మహనీయుల ఆధ్వర్యంలో ఎన్నో చారిత్రాత్మక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని గుర్తు చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు, సాగు భూములను పంచిన ఘనత సిపిఐకే దక్కుతుందన్నారు. అనంతపురం రూరల్ మండలంలో కూడా సిపిఐ ఎన్నో కాలనీలను పోరాటం ద్వారా నిర్మించిందని, ఈ కాలనీలలో ఇళ్ల పట్టాలు, మౌలిక సదుపాయాలు కల్పన కోసం పోరాటాల ద్వారా హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గ సాయి కార్యదర్శి శ్రీకాంత్, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి నరేష్, సిపిఐ నాయకులు దుర్గ ప్రసాద్, ధనంజి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పుట్లూరు మండల టీడీపీ పరిశీలికులుగా వడ్డే వెంకటేశులు

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** సింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం విజయవంతమైంది. పార్టీ రాష్ట్ర అధిష్టానం ఆదేశాలతో సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి సూచనల మేరకు టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులుని పరిశీలకులుగా నియమించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణ, స్థానిక ఎన్నికల వ్యూహాలపై వివరంగా చర్చించారు. పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడమే కాకుండా, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా నేతలు దృష్టి సారించాలని విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుట్లూరు మండలంలోని మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, 23 పంచాయతీల అధ్యక్షులను, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ కమిటీల ఎన్నికపై పరిశీలించామని పేర్కొన్నారు. . సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న, నియోజకవర్గం నాయకులు ఈశ్వీ బాబు, మండల అధ్యక్షుడు బాల రంగయ్య, సర్పంచ్ శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ శివారెడ్డి, మాజీ సర్పంచ్ శివపతి నాయుడు, పంచాయతీల వారీగా టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# 11న మంత్రి ధర్మవరం రాక

- 3 రోజులు పాదయాత్ర



**ధర్మవరం మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈనెల 11వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ధర్మవరం పట్టణంలో పాదయాత్ర చేపడుతున్నట్లు బిజెపి నాయకులు పేర్కొన్నారు. మంత్రి పాదయాత్ర కార్యక్రమాలు వెల్లడించారు. 11 నధర్మవరం పట్టణంలో ఉదయం 7:00 గంటలకు శివాలయం (తిక్కస్వామి నగర్) నుండి 7-వార్డు, 6-వార్డ్ శివ నగర్ (పబ్లిక్ హెల్త్ సెంటర్ కదిరి సెంటర్), 17-వార్డు సంజయ్ నగర్, సాయంత్రం 4:00 గంటలకు 18-వార్డ్ గాంధీ నగర్ (రాఘవేంద్ర స్వామి ఆలయం) నుండి,19- వార్డ్ ఇందిరా నగర్, 20- వార్డు పిఆర్‌టి వీధి లో పాదయాత్ర చేపడుతుండగా, 12 న 22వ వార్డు సాయినగర్ (పోలీస్ స్టేషన్), 21వ వార్డు సిద్దయ్య గుట్ట, 24వ వార్డు జోగోనికుంట, 36వ వార్డు లక్ష్మీనగర్ (అండర్ పాసేజ్), 38వ వార్డు కొత్తపేట, 39వ వార్డు రాంనగర్, 13న 37వ వార్డు టీచర్స్ కాలనీ (వెంకటేశ్వర స్వామి ఆలయం), 35వ వార్డు బాలాజీ నగర్, 34వ వార్డు రాజేంద్రనగర్, 8వ వార్డు కేశవనగర్, 9వ వార్డు లింగసెట్టి పాలెం, 8వ వార్డు బోయవీధి మొదలైన ప్రాంతాలు వరకు పాదయాత్ర చేపట్టనున్నారు. దీంతో మంత్రి మూడు రోజుల కార్యక్రమం ముగిస్తుంది. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు.

## నేడు ధర్మవరం మోడల్ స్కూల్లో మెగా పేరెంట్స్ డే

- హాజరుకానున్న పరిటాల శ్రీరామ్



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని తారక రమాపురం నందుగల మోడల్ పాఠశాల నందు గురువారం పిటిఎం 2.0 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు జరిగే మెగా పేరెంట్స్ కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ గౌరవనీయులు పరిటాలశ్రీరామ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి పట్టణ కమిటీ కోరింది.

## మెగా పీటీయం2కు తల్లిదండ్రులందరూ హాజరు కావాలి

- మండల విద్యాశాఖ అధికారులు



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2 కు విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ తప్పక హాజరు కావాలని మండల విద్యాశాఖ అధికారులు , మున్వర్ భాష, శ్రీనివాసులు తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో మొత్తం 54 పాఠశాలలో ఈ మెగా పీటీఎం 2 కార్యక్రమం నేడు నిర్వహిస్తున్నామని ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంబంధించి ఉపాధ్యాయులు అందరూ ఏర్పాట్లు చేసుకున్నారని వారు తెలిపారు. అలాగే ఉపాధ్యాయులు అందరూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రైవేట్ పాఠశాలలు ,కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కచ్చితంగా చేపట్టాలని అధికారులంతా ఆచరణాత్మకంగా పనిచేసి మెగా పీటీఎం 2 కార్యక్రమం ఎలాంటి లోటుపాట్లు లేకుండా జయప్రదం చేయాలని మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు.

## మరూరు సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

-నూతన పిఎసిఎస్ చైర్మన్ గోనుగుంట్ల గోపాల్



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మరూరు సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించి తెదేపా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతనంగా నియమితులైన మరూరు పి ఎ సిఎస్ చైర్మన్ గోనుగుంట్ల గోపాల్ అన్నా రు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరూరు పిఎసిఎస్ చైర్మన్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ కు, ఎమ్మెల్యే పరిటాల సునీతకు , మండల ఇన్చార్జ్ ధర్మవ రపు మురళికి మండల తెదేపా నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని తెలిపారు. తెదేపా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన అమరాపురం నందు పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న కాలనీ నందు చింత చెట్టులో ఉన్న తేనె పట్టును బుధవారం రాత్రి 8 గంటల సమయంలో పీకడానికి ఇనుప కడ్డీనివాడి ప్రమాదవశాత్తు కరెంటు తీగలకు తగిలి తిప్పేష్ (35) అనే యువకుడు విద్యుత్ షాకుతో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. తనతోపాటు దాసరి గిరీష్, దాసరి మంజునాథ్ అనేవారు కూడా గాయాల పాలైనట్లు సమాచారం. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. దీనిపై పోలీసులను సమాచారం అడగగా ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలియజేశారు.




# ఫీజుల వడ్డన!

## అధిక వడ్డీలకు కారణం అధిక ఫీజులు కదా..!?

**అధిక వడ్డీలకు కారణం అధిక ఫీజులే కదా..!!?**

**50 శాతం చెల్లిస్తానే పుస్తకాలంటూ విద్యాసంస్థల యాజమాన్యం హుకుం..**

**తరగతి గదుల్లో విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్న ఫ్యాకల్టీలు...**

**అడకత్తెరలో పోక చెక్కలా తల్లిదండ్రులు...**

**స్పందించని విద్యాశాఖ అధికారులు.. చోద్యం చూస్తున్న ఎం ఈ ఓ లు...**

అనంతపురం విద్య మేజర్ న్యూస్

అధిక వడ్డీలు... చక్రవడ్డీలు.. బార్ వడ్డీలు.. అంతకు మించి చెప్పాల్సి వస్తే నిలువ దోపిడీ. ఇది క్లుప్తంగా అవసరమో కష్టమో ఉందని వడ్డీ వ్యాపారస్తులు వద్దకు వెళితే జరిగే వ్యవహారం. ఎన్నో సమస్యలు ఉంటే తప్ప పేద మధ్య ఎగువ తరగతి తల్లిదండ్రులు అధిక వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించారు. అయితే.. మే, జూన్, జులై మాసాల్లో ఎందుకు ప్రజలు అధిక వడ్డీలకు తీసు కొని అప్పుల పాలవుతున్నారన్న చర్చ తాజాగా దుమారం రేపుతుంది. అయితే అందుకు కారణం విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడిచి విచ్చల విడిగా అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలే అన్న వాదన ఇప్పుడు దావానంలా వ్యాపిస్తోంది. ఔను.. ఇది ముమ్మాటికి వాస్తవమే అన్నట్టుగా అనంతపురం వంటి కరవు జిల్లాలోని పలు విద్యాసంస్థలు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆక్షేపనీయంగా ఉంది. విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే పుస్తకాల వ్యాపారం మొదలు పెట్టిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆ తర్వాత ఫస్ట్ టర్మ్ ఫీజు కింద 30 నుంచి 50 శాతం ఒకేసారి చెల్లించాలనడం, కాట్ బుకింగ్ పేరిట రెసి డెన్సి విద్యాసంస్థల ఫీజుల వేధింపులు, అవసరం లేకపో యినా ఆయా విద్యా సంస్థల పేర్లు ముద్రించిన పుస్తకా లను వేలాది రూపాయలు పెట్టి కొనుగోలు చేయాల్సి రావడం, యూనిఫాంలు, షూలు అధిక ధరలకు వారి వద్ద తప్పక కొనాల్సి ఉండడంతో ఇద్దరు లేదా ముగ్గురు పిల్లల్ని చదివిస్తున్న తల్లిదండ్రులు అధిక వడ్డీలకు బారు వడ్డీలకు చక్ర వడ్డీలకు బలవుతున్న ఉదాంతాలు అనేకమున్నా.. ఆత్మాభిమానం కలిగిన తల్లిదండ్రులు బయట పడలేక లోలోనే మదన పడుతున్న కన్నీటి వెతలు ఎన్నో ఉన్నప్పటికీ... విద్యాశాఖ అధికారులకు అన్ని తెలిసినప్పటికీ... స్పందించకపోవడం ఏమిటో..? స్థానికంగా ఉన్న మండల విద్యాశాఖ అధికారులు కూడా అధిక ఫీజుల వేధింపులను చాలా లైట్ గా తీసుకోవడం గ్రహనీయం. మరి ఇప్పటికైనా జిల్లా కలెక్టర్.. జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఉప విద్యాశాఖ అధికారులు.. మండల విద్యాశాఖ అధికారులు స్పందిస్తారా.. లేక.. అధిక వడ్డీలకు ప్రధాన కారణమవుతున్న అధిక ఫీజులను చూసి చూడనట్టు వదిలేస్తారా.. వారి అధికార వినియోగానికి వదిలేద్దాం.




**అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వ్యాపారస్తులకు థర్డ్ డిగ్రీ ఇచ్చే అధికారం పోలీసులకు ఉందో లేదో తెలియదు కానీ.. అధిక ఫీజులు వసూలు చేస్తున్న కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల పీచమణిచే అధికారం మాత్రం ముమ్మాటికి విద్యాశాఖ అధికారులకు ఉంది. మరి ఎందుకో దాన్ని వినియోగించడం లేదు.. లోగుట్టు బాధిత తల్లిదండ్రులకు బాగా ఎరుక.**

### విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దందా..

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్..**



అనంతపురంలో ఒకవైపు వడ్డీ వ్యాపారం దందా నడుస్తుంటే దానికి అనుబంధంగా విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దందా నడుస్తోంది. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు 50 శాతం ఫీజు చెల్లిస్తే కానీ పుస్తకాలు ఇవ్వమని మెలకపెట్టడం విద్యార్థుల తల్లిదండ్రుల పాలిట శాపంగా మారింది. జిల్లా విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు వీడకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని పరమేష్ హెచ్చరించారు.

### విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే ప్రత్యక్ష ఆందోళనలు..

**జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం సిద్దు..**



కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న కారణంగానే ప్రస్తుతం విద్యార్థి తల్లిదండ్రులు అధిక వడ్డీలకు అప్పులపాలవు తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

### విద్యాణంణ్ణల జీూజజుూన్యాల జ్ఞు: వ్రజలు జుడ్డీల ఖారిు పడుతున్నా..

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి..**



అనంతపురం జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు ఫీజుల రూపంలో దోపిడీ చేస్తున్న విద్యాసంస్థల వల్లే ప్రజలు అధిక వడ్డీ వ్యాపార బారిన పడుతున్నారని.. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలు అరికట్టకపోతే పరిస్థితి మరింత శృతి మించిపోతుంది. విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కుల్లాయి స్వామి డిమాండ్ చేశారు.

### విద్యార్థుల తల్లిదండ్రులకు మద్దతుగా నిలుస్తాం..

**ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి..**



ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ధన దాహానికి అప్పుల ఊబిలో కూరుకుపోతున్న విద్యా ర్థుల తల్లిదండ్రులకు ఏఐఎస్బి అండగా నిలుస్తుంది. తక్షణమే అధిక ఫీజులకు అడ్డుకట్ట వేసి విద్యా సంవత్సరం ముగింపులోపు ఫీజులు చెల్లించే సౌలభ్యం విద్యార్థుల తల్లిదండ్రులకు కల్పించని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తే పతనం తప్పదు




## కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన సీఐటీయూ నాయకులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా కార్మికులకు రక్షణగా ఉన్న కార్మిక చట్టాలను కుదించి, హక్కులను కాలరాయాలని చూస్తే కేంద్రప్రభుత్వానికి పతనం తప్పదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున హెచ్చరించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని వినాయకసర్కిల్ నుండి అంగన్ వాడీ, ఆశ , మధ్యాహ్న భోజన, మున్సిపల్ పారిశుద్య, ఇంజనీరింగ్, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం, భవన నిర్మాణ, చేనేత కార్మికులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, గంటపాటు తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలంటూ నినాదాలు చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ప్రైవేటు రంగసంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, స్కీం వర్గాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల కుదింపును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మిక సంఘాలు చేపట్టిన ఈ సమ్మెకు సీపీఎం సీనియర్ నాయకులు నాగరాజు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్, నాయకులు కుమార్, తిమ్మరాజు, అశోక్, మధు, తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోశాధికారి రాధ, మున్సిపల్ పారిశుద్య విభాగం నాయకులు రాము, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు తిప్పేరుద్ర, శ్రీరామిరెడ్డి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు లక్ష్మీదేవి, మారెక్క, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిల్లలతో ముఖాముఖి

కొత్తచెరువు మేజర్ న్యూస్



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనలను అధికారుల సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా, పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ బాలుర బాలికల పాఠశా లలో ఏర్పాటుచేసిన మెగా పేరెంట్ టీచర్ మీట్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మం త్రి నారా లోకేష్ పాల్గొంటారని అన్నారు. కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉదయం శ్రీ సత్య సాయి ఎయిర్పోర్టు నకు వస్తారని, అక్కడినుండి రోడ్డు మార్గాన కొత్తచె రువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరు కొని మెగా పేరెంట్ టీచర్ మీట్ కార్యక్రమం లో పాల్గొంటారన్నారు. అనంతరం ప్రభుత్వ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం లో పాల్గొంటారని అన్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఏకశిలా ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో

# యోగా శిక్షణ తరగతులు





**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని మేలాపురం దండు రోడ్డు లో వెలసిన 27 అడుగుల అంజనేయ స్వామి ఏకశిలా విగ్రహం ఆలయ ప్రాంగణంలో దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు వివేకానంద యోగ కేంద్రము ఆధ్వర్యంలో యోగ శిక్షణా తరగతులు విజయవంతంగా జరుగుతున్నాయి. ఈ శిక్షణా తరగతులకు ప్రతిదినము 50 మంది పైబడి యోగా శిక్షణకు హాజరవుతున్నారని వివేకానంద యోగా కేంద్రము కార్యదర్శి, సహా కార్యదర్శి బదరీ నారాయణ, కరే రమేష్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్లు గా మాకం బాలాజీ కుమార్, దేవాంగం శంకరప్ప, ముదిరెడ్డిపల్లి నరసింహ రెడ్డి, ఈరంటి బాలాజీ లు యోగా శిక్షణ ఇస్తున్నారు. ఈ యోగా శిక్షణ తరగతులకు ముదిరెడ్డి పల్లి, మేలాపురం, సదాశివ నగర వాసులు శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ గౌరవ అధ్యక్షులు ప్రియా గంగాధర్, అధ్యక్షులు నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి చౌడేష్, శైలశ్రీ ప్రభాకర్, లక్ష్మీనారాయణ, వెంకటేష్, గంగప్ప మొదలగువారు శ్రీ వివేకానంద యోగ కేంద్రం వారికి ధన్యవాదాలు తెలియజేశారు . ప్రతి దినం యోగ చేయడం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం కలుగునని దేవాలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.



## న్యాయమూర్తులపై అనుచిత వ్యాఖ్యలు తగదు

### విధులు బహిష్కరించి నిరసన తెలిపిన న్యాయవాదులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** హైకోర్టు న్యాయ మూర్తులపై సోషియల్ మీడియా లో కొందరు పనిగట్టుకుని అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని రాయదుర్గం బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశప్ప, ఈసీ వన్నూరుస్వామి అన్నారు. బార్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం విధులు బహిష్కరించి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ముందు న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ హైకోర్టు న్యాయమూర్తులపై సోషియల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రవిచంద్ర, కోశాధికారి రాజశేఖర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఆర్టీ జగన్ మోహన్ రెడ్డి . లోకానంద, నరసింహారావు, జాన్సన్, రాజారావు తదితరులు పాల్గొన్నారు.



## సహకార సంఘం అధ్యక్షులుగా మండలంలో ముగ్గురికి అవకాశం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మండలంలో సహకార సంఘం అధ్యక్షులుగా కూటమి పార్టీ ముగ్గురికి అవకాశం కల్పించింది. బుధవారం ఈ మేరకు పుట్టపర్తి ముమ్మనేని వెంకట్రాముడు, వెంగళమ్మ చెరువు శ్రీరామ్ రెడ్డి, పెడపల్లి విజయ్ కుమార్ లను నూతన సహకార సంఘం అధ్యక్షులుగా ప్రభుత్వం ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. నుండి బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి నిస్వార్థంగా సేవ చేసినందుకే తమకు ఈ అవకాశం దక్కిందని, ఇప్పటినుండి మరింత బాధ్యత పెరిగిందని రైతుల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. మా ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి మండల టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎన్నికైన సహకార సంఘం అధ్యక్షులను పూలమాలలు శాలబాలతో సన్మానించారు.

## కార్మిక చట్టాల జోలికొస్తే మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదు

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ



**గుమ్మగట్ట మేజర్ న్యూస్:** దేశవ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులకు రక్షణగా ఉన్నటువంటి కార్మిక చట్టాలను కుదిరించి కార్మికులకు ఉన్నటువంటి హక్కులను కాల రాయాలని చూస్తే మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు హెచ్చరించారు. బుధవారం కార్మిక హక్కుల పరిరక్షణకై కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గుమ్మగట్ట మండలం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి,కార్మికులతో కలిసి స్థానిక ఆర్ డి టి స్కూల్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టి అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద గంటపాటు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి మేరీ మాట్లాడుతూ, కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం కార్మికుల యొక్క సంక్షేమాన్ని గాలికి వదిలేస్తూ, కార్పొరేట్ల సేవలో తేలియాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే విధానాలను అవలంబిస్తోందని అందులో భాగంగానే మన దేశంలోని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందని , ఈ లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులకు ప్రమాదకరమని కావున తక్షణమే వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, స్కీం వర్గాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం స్పందించి అనేక సంవత్సరాలుగా కార్మికులకు రక్షణగా ఉన్నటువంటి కార్మిక చట్టాలను కుదింపును ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి మేరీ అంగన్వాడి వర్కర్స్ టీచర్స్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సెక్టర్లీడర్లు రుద్రమ్మ చంద్రకళ రాధిక మల్లక్క మెహ్రూన్ ఇంతదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని విశ్వ గురువుగా నిలపడమే ఏబీవీపీ లక్ష్యం




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అనంతపురం నగరంలో కాగడాల ర్యాలీ నిర్వహిచారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కేవలం విద్యా రంగా సమస్యల పరిష్కారం కోసం మాత్రమే కాకుండా నేషన ఫస్ట్ సెల్ఫ్ నెక్స్ట్ అంటూ విద్యార్థుల్లో జాతీయ భావాలు దేశభక్తిని పెంపొందిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీపీ అని పేర్కొన్నాడు. ఎంతోమంది సాధారణ విద్యార్థులను అసాధారణ నాయకులుగా దేశానికి అందించిన గొప్ప సంస్థ ఏబీవీపీ అని తెలిపారు. కావునా ప్రతి ఒక్క విద్యార్థి భాగస్వామ్యాలు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శివరాజ్, నాయకులు దివాకర్ నాయక్, విజయ్,బాబు భూతరాజు, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ వైకాపా నాయకులకు కనబడవా?

### టిడిపి యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్



**అమరాపురం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజాధరణ ఓర్వలేక వైకాపా నాయకులు నియోజకవర్గం లో తప్పుడు ఆరాధనలో ప్రభుత్వంపై చేస్తున్నారని, ప్రభుత్వం చేపట్టుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు వైకాపా నాయకులకు కనబడవా? అని మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అని పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఏడాది పాలనలో నిరుపేదలకు అన్న క్యాంటీన్లో పునరుద్ధరణ కనబడలేదా అని ప్రశ్నించారు. అలానే రైతులకు వంద రూపాయలకే వారసత్వ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని సచివాలయంలో ప్రారంభించడం ఎంతోమంది నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రస్తుతం దేశంలోని 10 ఎకరాలు కలిగిన ఎస్సీ రైతులకు 100 శాతం సబ్సిడీతో డ్రిప్పు స్ప్రింగ్ కలర్లను, ఓసి బీసీలకు 90% సబ్సిడీతో డ్రిప్ సౌకర్యాన్ని కల్పించడం ఎంతోమంది రైతులకు మేలు చేకూరుతుందన్నారు. రాయలసీమ ప్రాంతాల జిల్లాలో రైతులు బిందు సేద్యం లేనిదే పంటలు పండలేని దుస్థితి నెలకొన్న తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ఈ విషయాన్ని వైకాపా నాయకులు గమనించాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి విద్యార్థికి 15 నేల రూపాయలు తల్లికి వందనం సంక్షేమ పథకాలు ఏడాదిలోపే ఎన్నో అబివృద్ధి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన విషయం తెలుసుకోవాలని వైకాపా నాయకులకు హితవు పలికారు.

## ఆవుల అక్రమరవాణాను అడ్డుకున్న వీహెచ్పీ సభ్యులు

### ఆవులు తరలిస్తున్న కంటైనర్ ను పోలీసులకు అప్పగింత



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కర్నాటక నుండి అనంతపురం వైపు కంటైనర్ లో ఆవులు తరలిస్తున్నారని తెలుసుకున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు అనంతపురం రోడ్డు రైల్వే ట్రాక్ వద్ద బుధవారం అడ్డగించారు. సంబంధిత కంటైనర్ ను పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేయాలని పిర్యాదు చేశారు. ఈ కంటైనర్ లో 10 ఎద్దులు, 7 ఆవులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. హిందువులు పవిత్రంగా పూజించే గోవులను కొంతమంది దళారులు కర్నాటక నుండి రాయదుర్గం మీదుగా తమిళనాడు కు తరలించి, కబేళాలకు అమ్ముతున్నట్లు వీహెచ్పీ రాయదుర్గం శాఖ అధ్యక్షులు దేవిరెడ్డి పల్లి రాజేష్ ఆరోపించారు. గోవులను కబేళాలకు తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసి స్టేషన్లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీ నాయకులు సత్యనారాయణ, నాగరాజు, శ్రీనివాసులు, ప్రశాంత్ యాదవ్, మల్లికార్జున, మిట్టే రమణ, జయంతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గర్భిణీ సరైన పోషకాహారం తీసుకోవాలి..

### - డాక్టర్ శంకర్ నాయక్

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ తెలియజేశారు.కార్యక్రమంలో భాగంగా గర్భిణీ మహిళలకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది.వారికి తగిన విధంగా వైద్యుల సలహాలు,సూచనలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ మహిళ కూడా మూడవ నెలలోనే వైద్య సిబ్బంది దగ్గర నమోదు చేయించుకోవాలని సూచించారు.టీటీ ఇంజక్షన్ వేయించుకొని, ప్రతినెల క్రమం తప్పకుండా ఉచితంగా వైద్య పరీక్షలు,రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ప్రభుత్వం ఉచితంగా రెండుసార్లు స్కానింగ్ కూడా చేస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషకాహారం, రక్తహీనత గురించి అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణీ మహిళ కూడా ఐరన్ మాత్రలు వాడాలని, అంగన్వాడీ సెంటర్లో ఉచితంగా అందించే పోషకాహారం తీసుకోవాలని సూచించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణి మహిళలకు తరిమెల గ్రామానికి చెందిన దాత అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ నాయక్ ,పిహెచ్ ఎన్ గ్రేసీ లలిత, సూపర్వైజర్ నాగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ తిప్పేస్వామి,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విఠోబస్వామి కల్యాణోత్సవం



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని రంగ సుభేఫిర్క భగవాన్ దాస్ విఠోబస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రుక్మిణి సమేత విఠోబస్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రా. చ్ఛారణల నడుమ కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకల్లో డీఎంఅండ్ హెచ్ ఈబీ దేవి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమ నిర్వహించారు. విఠోబస్వామి వారు ఐరావత వాహనపై గ్రామోత్సవం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

కదిరి, మేజర్ న్యూస్ : తలుపుల మండలం గుండువారిపల్లి గ్రామానికి చెందిన అశోక్ కుమార్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 10 లక్షల చెక్కును ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ వారి స్వగృహంలో పంపిణీ చేశారు. కుమారుడు అనారోగ్యం పై బాధితుని తండ్రి మాజీ సర్పంచ్ రామ్మోహన్ కు తెలియజేయడంతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీసుకెళ్లారు. ఎమ్మెల్యే కందికుంట ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆరోగ్య చికిత్స నిమిత్తం రూ. 10 లక్షలు చెక్కు మంజూరు చేయగా బుధవారం బాధితుడి ఎమ్మెల్యే కందికుంట చెక్కును అందజేశారు. తమ కుమారుడు ఆరోగ్యం పట్ల వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.




# బంగారుపాళ్యంలో వైసీపీ కార్యకర్తలపై లాఠీచార్జ్‌ని ఖండిస్తున్నాం

## - జగన్ ప్రజల్లోకి రాకూడదన్న లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం వివాదాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఖూనీ చేస్తున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల కష్టాలు తెలుసుకు నేందుకు బుధవారం బంగారు పాళ్యం మార్కెట్‌కు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెళ్లిన సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలపై అనంత వెంకట రామిరెడ్డి స్పందించారు. రైతు సమస్యలపై వైఎస్ జగన్‌కు ఉన్న బాధ్యత ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కష్టాలు ప్రారంభం అయ్యాయని పేర్కొన్నారు. ధాన్యం రైతులు, పొగాకు రైతులు, మిర్చి రైతులు.. తాజాగా మామిడి రైతులు గిట్టుబాటు ధరలేక అల్లాడిపో తున్నారన్నారు. ఇలాంటి తరుణంలో మామిడి రైతులతో మాట్లాడేం దుకు వైఎస్ జగన్ బంగారుపాళ్యంకు వెళ్తే వైసీపీ కార్యకర్తలు, రైతుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయమన్నారు. లాఠీచార్జ్‌ను ఖండిస్తున్నామని తెలిపారు. పక్కా ప్లాన్‌తోనే ప్రభుత్వం, పోలీసులు జగన్ పర్యటనల్లో వివాదాలు సృష్టిస్తున్నారని తెలిపారు. వైఎస్ జగన్ వస్తున్నారని తెలియగానే రైతులు, వైసీపీ నాయకులను బెదిరించారని..నోటీసులు జారీ చేశారని తెలిపారు. సాక్షాత్తూ ఎస్పీ స్థాయిలో ఉన్న వ్యక్తి జగన్‌ను కలిస్తే రౌడీషీట్లు తెరుస్తామంటూ బెదిరించడం చూస్తే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. వైఎస్ జగన్ ప్రజల్లోకి రాకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం కావాలని వివాదాలు సృష్టిస్తోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎవరూ ప్రశ్నించకూడదన్న ధోరణిలో చంద్రబాబు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఎన్ని ఆంక్షలు పెట్టినా, ఎంత మందిపై కేసులు పెట్టినా ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

## బూత్ లెవెల్ అధికారులకు విధులపై శిక్షణ



కదిరి, మేజర్ న్యూస్: భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం కదిరి ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కదిరి ఆర్డీవో వి వి ఎస్ శర్మ హాజరయ్యారు. ఆర్డీవో మాట్లాడుతూ శిక్షణలో భాగంగా ఓటరు నమోదు ఓటరు జాబితా, నవీకరణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రత్యేక సమ్మరీ రివిజన్ పై బిఎల్ వరకు అవగాహన కల్పించారు. ఇంటింటికి వెళ్లి సర్వేలో నడవడిక, పూర్తి ఓటరు జాబితా పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళి కృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వర్ ప్రసాద్, ఆర్ రవి నాయక్ సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, బిఎల్వో లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా నేతృత్వంలో నిరసన




అనంతపురం మేజర్ న్యూస్ : కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అఖిలభారత ట్రేడ్ యూనియన్లు జూలై 9 చేపట్టిన సార్వత్రిక సమ్మె కు మద్దతుగా సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా( కమ్యూనిస్టు) పార్టీ ఆధ్వర్యంలో అనంతపురం నగరం లోని క్లాక్ టవర్ దగ్గర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు) పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ డి రాఘవేంద్ర మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులన్నింటినీ కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి ప్రైవేట్ పరిశ్రమల యాజమాన్యానికి అత్యధిక లాభాలను పొందే విధంగా కార్మికులను పనిచేయించుకోవడానికి, యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా, ఉద్యోగ భద్రత లేకుండా చేస్తాయని అదేవిధంగా కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మరియు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని , ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ బ్యాం కులు ప్రైవేటీకరణ ఆపాలని ఈ సమ్మె సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ యు సి ఐ కమ్యూనిస్టు పార్టీ జిల్లా కమిటీ నాయకులు కె.తబ్రేజ్ ఖాన్, బి. నాగ ముత్యాలు, నగర నాయకులు కె. నాగరాజు, సురేష్ పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర మండల పరిధిలోగల గంగలవాయిపాలెం గోవిందాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా.. వ్యవసాయ అధికారి తిమ్మప్ప మాట్లాడుతూ.వేరుశనగను జూలై నెల ఆఖరి వరకు సాగు చేయవచ్చు అని తెలిపారు మంచి పదునైన వర్షం పడితేనే విత్తనం వేసుకోవాలి అన్నారు అరకొర తేమకు ఇత్తుకుంటే మొలక శాతం తగ్గుతుందన్నారు అలాగే పంటల బీమా పై రైతులకు అవగాహన కల్పించారు పంటల బీమాకు నమోదు చేసుకోండని ప్రజలకు తెలియజేశారు సత్యసాయి జిల్లాలో వాతావరణ ఆధారిత బీమా లో వేరుశనగ పత్తి దానిమ్మ టమోటా మరియు చీని పంటలకు అమలవుతున్నట్టు తెలిపారు బ్యాంకులో పంట రుణాలు తెచ్చుకొనని రైతులు జూలై 15వ తేదీలకు బ్యాంకులకు సంప్రదించి పంటల బీమా చేసుకోవాలన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ పథకాలు అమలు చేస్తున్నారు ఈ అవకాశాన్ని రైతులు మరియు కవులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన కార్మికులు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలం కేంద్రంలోని సచివాలయం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు సిఐటియు నాయకులు ర్యాలీ గా వెళ్లి,మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు, మండల నాయకులు వివి రమణ, సిఐటి యు కన్వీనర్ కుల్లాయప్ప మాట్లాడుతూ లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులకు, గ్రాడ్యుటి సౌకర్యం కల్పించాలని, కార్మికులకు, రిటైర్మెంట్, బెనిఫిట్, సౌకర్యం కల్పించాలని, కార్మికులను, పర్మనెంట్ చేయాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుందామని, లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు, పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో, రైతు సంఘం, నాయకులు, రామిరెడ్డి, అంగన్వాడి, ప్రాజెక్ట్ ఉపాధ్యక్షురాలు, ఆశీర్వా దమ్మ, సెక్టార్ లీడర్లు, మణిమాల, ఆదిలక్ష్మి, వరలక్ష్మి, విమలమ్మ, సునీతా బాయి, పంచాయతీ కార్మికులకు స్వచ్ఛభారత్ కార్మికులు, అంజినప్ప, నిర్మల, నాగమ్మ, రమణమ్మ, లక్ష్మీ నరసమ్మ, సుగుణమ్మ, సాలెమ్మ, శ్రావణి, సుందరయ్య కాలనీ వాసులు, కాంతమ్మ, అంజి, అంగన్వాడీ టీచర్లు ఆయాలు పంచాయతీ కార్మికులు, తది తరులు పాల్గొన్నారు.



# దేశ ప్రజలు చూసేలా టూరిజం సర్క్యూట్ అభివృద్ధిచేస్తాం

### - కదిరి లక్ష్మినరసింహస్వామి ఆలయ ప్రాశస్థ్యంపై విస్తృత ప్రచారం - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ కింద ఆగమశాస్త్రం మేరకు కదిరి లక్ష్మినరసింహ స్వామి ఆలయ అభివృద్ధి, భృగుతీర్థం సుందరీకరణ, చేయాల్సిన అభివృద్ధిపై బుధవారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వీవీఎస్ శర్మ అధ్యక్షత న ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆలోచనల మేరకు టూరిజం సర్క్యూట్‌తో అభివృద్ధిలో భాగంగా కదిరి లక్ష్మినరసింహస్వామి ఆలయం, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను, అలాగే విశ్వకవి వేమన ఆలయం, బట్రేపల్లి వాటర్‌ఫాల్స్, పుట్టపర్తి సత్యసాయిబాబా, లేపాక్షి ఆలయాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రాసస్థ్యంను విస్తృతంగా ప్రచారం చేయడం, ఆలయాన్ని దేశ ప్రజలు చూసేలా అభివృద్ధి చేయాలని ఆలోచనతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, టూరిజం శాఖ మంత్రిని కలిసి కోరడం జరిగిందన్నారు. ఇదే అంశంపై సైతం అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి టూరిజం, ఆలయాల అభివృద్ధి కోసం ఆ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి టూరిజం సర్క్యూట్ అభివృద్ధిపై డీపీఆర్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారని తెలిపారు. ముఖ్యంగా కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను మరింత వైభవంగా జరిగేలా, దేశ ప్రజలందరూ వీక్షించేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ఆశయమని, ఇందుకు దేవాదాయ, ధర్మదాయ, ఆలయ అర్చకులు, అధికారులు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి,మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, తహాశీల్దార్ మురళీక్రిష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు ఎ.వి.నరసింహాచార్యులు, చిదానంద,ఎన్ఆర్ఐలు డాక్టర్ విశ్వనాథ్, ప్రసాద్, అడ్వైజర్ సత్తి, సీహెచ్ రామక్రిష్ణ, చైతన్య పాల్గొన్నారు.



## వామపక్షాల ఆధ్వర్యంలో ర్యాలీ

తనకల్లు ,మేజర్ న్యూస్ : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వామపక్ష నాయకులు ఆధ్వర్యంలో కార్మికులు మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ర్యాలీ, అంబేద్కర్ కూడలిలో మానవ హారం ఏర్పడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ,మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు ఇవ్వాలని, ఆశా, అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరిం చాలాన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి వి రమణ, శివన్న, ఒంటెద్దు వేమన్న, వెంకటరమణ, సిపిఐ మండల కార్యదర్శి రెడ్డప్ప, అంగన్వాడీ, ఆశ యూనియన్ నాయకురాలు భాగ్యమ్మ, కళావతి, ఉమా దేవి, శ్రీనివాసులు, వెంకటేష్, నాగేంద్ర, చలపతి, శ్రీనివాసులు, రమణ, అంజి, నాగేంద్ర , అంగన్వాడి, ఆశాలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం




తనకల్లు, మేజర్ న్యూస్ : బాల్యవివాహాలు లేని సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ కోరారు.మండల పరిధిలోని సీజీ ప్రాజెక్టు గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం బాల్య వివాహాలు, మిషన్ వాత్సల్య పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి, డి సి పి యు సభ్యులు మేఘ న మాట్లాడుతూ బాలికలకు అవగాహన లేక తల్లిదండ్రులు 18 ఏళ్ల లోపే ఆడ పిల్లలకు బాల్య వివాహం చేస్తున్నారని అవి చట్టరీత్యా నేరం అన్నారు. ఆపదలో ఉన్న బాలల రక్షణకు చైల్డ్ లైన్ టీం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బాలలందరూ చదువుకొని ఉన్నత స్థితికి చేరాలన్నారు. అనంతరం బాల్య వివాహాల నిరోధక చట్టం, మిషన్ వాత్సల్య పథకం బాలల హక్కుల చట్టాలతో పాటు హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 100 ,181, 121, ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మహిళా కార్యదర్శి ఫాతిమా, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణ, వైస్ ప్రిన్సిపాల్ పారేస్ నాయక్, ఉపాధ్యాయులు కొండప్ప, శారద, భార్గవి, శివన్న, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజ శేఖర్ రెడ్డి 76వ జయంతిని మంగళ వారం నార్పల మండల కేంద్రంలోని సత్యసాయి అనాధ ఆశ్రమంలో వైఎస్ఆర్సిపి అనంత నగర కార్యదర్శి బోనాల హరికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం ఆశ్రమం లోని చిన్న పిల్లలకి అన్నదానం చేశారు. హరికృష్ణ మాట్లాడుతూ చిన్న పిల్లల మధ్య వైయస్సార్ జయంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో సంక్షేమం అంటే గుర్తొచ్చేది మొదట వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. పేద పిల్లలకు ఫీజు రియంబర్స్మెంట్ కల్పించి ఉన్నత విద్యను అభ్యసించే విధంగా చేశారని, 108 అంటే గుర్తుకు వచ్చేది వైయస్ రాజశేఖర్ రెడ్డి గారే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు గుజ్జుల శివయ్య , సాయి కృష్ణ, భాను, యుగంధర్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## భవాని నగర్‌లో పేకాట

### - ఎనిమిది మంది అరెస్ట్, లక్ష 49,000 స్వాధీనం.

### పక్క సమాచారంతో దాడి చేసి పట్టుకున్న వన్ టౌన్ ఎస్ఐ. శ్రీనివాసులు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని భవాని నగర్ లో ఒక ఇంటిలో పేకాట ఆడుతూ ఉండగా పక్కాగా వచ్చిన సమాచారంతో వన్ టౌన్ ఎస్ఐ శ్రీనివాసులు దాడి చేశారు వారి వద్ద నుంచి లక్ష 49 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు కేసులు నమోదు చేశారు పూర్తిస్థాయిలో విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలియజేశారు. ఎవరైనా సాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. పేకాట ఆడి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని కుటుంబాలను దూరం చేసుకోవద్దని భార్య పిల్లలతో సుఖంగా ఉండాలి కానీ పేకాట మట్కా జోలికి వెళ్లి డబ్బులు తగలేసి నష్టపోవద్దని వారికి తెలియజేశారు ఇంకోసారి ఇలా పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.



## శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్న రాజస్థాన్ గవర్నర్..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శ్రీ సత్య సాయి బాబా మహాసమాధిని రాజస్థాన్ గవర్నర్ హరిబాబు కిషన్ రావు బాగ్దే దర్శించుకున్నారు. రెండు రోజుల నుంచి ప్రశాంతి నిలయంలో మానవతా విలువల అంశంపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. కార్యక్రమం ముగిసిన అనంతరం గవర్నర్ రామకృష్ణ మిషన్ వివేకానంద ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ కోల్ కతా వైస్ చైర్మన్ స్వామి సర్వోత్తమానంద కలసి ప్రశాంతి నిలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజస్థాన్ రాష్ట్ర గవర్నర్ కు శ్రీ సత్య సాయి ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్, చక్రవర్తి తదితరులు స్వాగతం పలికారు. బుధవారం ప్రశాంతి నిలయంలోని శ్రీ సత్యసాయి మహా సమాధి చెంతన మానవతా విలువలు నీ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిభే కిషన్ రావు భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. శ్రీ సత్య సాయి బాబా మహాసమాధి దర్శనానంతరం గవర్నర్ ను ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షులు నిమిష్ పాండే పాల్గొన్నారు.

## విద్యార్థినికి మెరుగైన వైద్యం..

### - ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం

### - స్వయంగా శస్త్ర చికిత్స చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్



అనంతపురం మేజర్ న్యూస్ : గుత్తి మండలంలోని రాజా పురం గురుకుల పాఠశాల 8వ తరగతి విద్యార్థిని మైథిలికి మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తెలిపారు. రెండు రోజుల క్రితం ఆమె ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడడంతో తీవ్ర గాయాల పాలయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె రెండు కాళ్లకు శస్త్ర చికిత్స చేయాల్సి ఉందని తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం తానే స్వయంగా ఒక కాలికి శస్త్ర చికిత్స చేశానని తెలిపారు. రెండవ శస్త్ర చికిత్స శనివారం చేయాల్సి ఉందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా అనస్తీసియ వైద్యుడు శ్రీహరితో కలిసి శస్త్ర చికిత్సను విజయవంతంగా చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు విద్యార్థినికి మెరుగైన వైద్య సేవలను అందించేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని తెలిపారు. ఆమె ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం మెరుగ్గా ఉందన్నారు. శనివారం రెండవ శస్త్ర చికిత్సను విజయవంతంగా చేస్తామన్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉందన్నారు.

## రైలు కిందపడి ఉద్యోగి ఆత్మహత్య

### - ఆర్థిక సమస్యలే ప్రధాన కారణం



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని పిటిసి క్రీడా మైదానం ఎదుట రైల్వే ట్రాక్ డౌన్ లైన్ పై నగరంలోని విద్యుత్ నగర్ సర్కిల్ కు చెందిన ప్రభుత్వ తెలుగు పండిట్ అంకిరెడ్డి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర సతమతమవు తున్న అతను జీవితం పై విరక్తి చెంది మంగళవారం రాత్రి తన సెల్ ఫోన్ ను ఇంటిలోనే వదిలేసి పిటిసి క్రీడా మైదానం ముఖ ద్వారం ఎదుట ఉన్న రైల్వే లైన్ పై రైలు కిందపడి మృతి చెందినట్లు స్థానికులు గుర్తించారు. దీంతో సమాచారాన్ని రైల్వే పోలీసులకు అందించారు. రైల్వే ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. తొలుత గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లుగా గుర్తించి సామాజిక మాధ్యమాల ద్వారా మృతి చెందినది ప్రభుత్వ ఉపాధ్యాయుడని గుర్తించారు. ప్రస్తుతం బుకరాయ సముద్రం మండలంలోని సిద్ధరాంపురంలో తెలుగు పండిట్ గా పనిచేస్తున్నారు. దీంతో మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## నివాళులర్పించిన ఎమ్మెల్యే కందికుంట

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని తలమర్ల వాండ్లపల్లి పంచాయతీ గురోజన వాండ్లపల్లి లో టిడిపి నాయకులు విజయ్ కుమార్ (45) గుండె పోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మృతుడి భౌతిక కాయంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ నిచ్చారు. ఎమ్మెల్యే వెంట కన్వీనర్ రాజశేఖర్ బాబు, బేకరీ నాగరాజు, సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ అశ్వత్ నాయుడు, కుండా వెంకటరమణ, దేవేందర్ గౌడ్, కిరణ్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ గుత్త ప్రసాద్, యువ నాయకులు సతీష్ చౌదరి,మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్లు ఎద్దుల అంజనప్ప, తవలం వేణు లతో పాటు ఇతర నాయకులు ఉన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు నిరసన



నల్లమాడ, మేజర్ న్యూస్:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మె లో భాగంగా బుధవారం నల్లమాడ లో సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల పట్ల వివక్ష చూపు తూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగో లేబర్ కోడం తెచ్చిందని విమర్శించారు. కోడ్ లనీ వెంటనే ఉపసంహరించుకొని కార్మికులు న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అదేవిధంగా అంగన్వాడీల్లో పనిచేస్తున్న కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, తదితర డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రంగమ్మ, పద్మావతి, లక్ష్మీదేవి, అరుణమ్మ, మేరీ సుజాత, గంగాదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్‌సిపి నాయకుల నిరసన ర్యాలీ




కదిరి, మేజర్ న్యూస్: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ పిలుపులో భాగంగా బుధవారం ఆర్ సి పి నాయకులు కదిరి పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి నాగన్న మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి బిజెపి పాలనను అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు కార్మికులకు, రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించడం, రైతు వ్యతిరేక విధానాన్ని అవలంబించడం దురదృష్టకరమన్నారు. తక్షణమే 10 గంటల విధానాన్ని రద్దు చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ లో తొలగించిన 5,000 మంది కాంట్రాక్టు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, కనీస వేతనం 28 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ కార్యదర్శి శేఖర్, పివిఎస్ జిల్లా కార్యదర్శి సుగుణమ్మ, అంజ నమ్మ,రాష్ట్ర కార్యదర్శి అరుణ్ కుమార్ ,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు..

### - సార్వత్రిక సమ్మె నిరసన ర్యాలీలో జిల్లా ఐక్య కార్మిక సంఘాల నేతల హెచ్చరిక




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ... కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని జిల్లా ఐక్య కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు. దేశవ్యాప్త కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన జాతీయ సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా బుధవారం నగరంలో ఏఐటీయూసీ,సీఐటీయూ,ఐ ఎఫ్టియూ, ఏఐఎఫ్టియూ, వైఎస్ఆర్టియూ తదితర ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. కీ ర్యాలీ స్థానిక క్రిష్ణ కళామందిర్ నుండి భారీ కార్మిక ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కార్మిక సంఘాల హక్కులను అణచివేసే ప్రభుత్వ చర్యను ప్రశ్నిస్తూ, పెట్టుబడిదారులు భారతదేశానికి కార్మికుల వల్ల కాదు, ఒకటి లేదా రెండు కంపెనీలను ప్రోత్సహించే ప్రభుత్వ విధానం వల్ల వస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నియామకాలను నిలిపివేసి, యువతకు ఉద్యోగాలు సృష్టించడానికి బదులుగా, ఇప్పటికే తక్కువ జీతాలకు, ఎటువంటి సామాజిక భద్రత లేకుండా పదవీ విరమణ చేసిన వారిని నియమించడం రైల్వేలో ఉక్కు రంగంలో ప్రారంభించారన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో దాదాపు 15 లక్షల నోటిఫైడ్ ఉద్యోగ ఖాళీలు ఉన్నా వాటిని భర్తీ చేయడంలో మోడీ శ్రద్ధ చూపడం లేదన్నారు. బదులుగా అనేక ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టైజేషన్ చేస్తోందని ప్రస్తుత ఉద్యోగులకు, పాత పెన్షన్ పథకం (ఓ పి ఎస్ )ను పునరుద్ధరించకుండదని ఏకీకృత పెన్షన్ పథకం (యుపిఎస్)తో ముందుకు వెళ్లామని చెప్పడం సిగ్గుచేటన్నారు.ఉపాధి లింక్డ్ ఇన్సెంటివ్, ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌లోని కార్మికుల డబ్బును యజమానులకు నిధులు సమకూర్చడానికి ఉపయోగించడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ,ఐఎఫ్టియూ సంఘాలనేతలు నాగేంద్ర కుమార్,ఏసు రత్నం, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్జిఏ కింద పని దినాలను పెంచాలని, అన్ని రంగాలకు నెలకు రూ.26000 జాతీయ కనీస వేతనం, నెలకు రూ.9000 కనీస పిఎఫ్ పెన్షన్ , ఏ పెన్షన్ పథకాల పరిధిలోకి రాని వారికి రూ.6000 నెలవారీ పెన్షన్‌ను పెంచాలని డిమాండ్ చేశారు. ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజేష్, ఏఐటియుసి నగర కార్యదర్శి ఈ కృష్ణుడు, నగర అధ్యక్షుడు జి చిరంజీవి, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజు ఏఐటియుసి నాయకులు రామకృష్ణ అక్బర్ వలి వేణుగోపాల్ శివకృష్ణ నాగేంద్రబాబు రఫీ శోభ రాణి పా మీద ప్రశాంత్, తిరుమలయ్య నారాయణ రాంబాబు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పరిగి రోడ్ల మీద ప్రవహిస్తున్న మురుగు నీరు





పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడం తో మురికి నీరు ఎక్కడికక్కడే ఆగిపోయింది.దీంతో సమీపంలోనీ పైడేటి సర్కిల్ నుంచి నేషనల్ హైవే మీద ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు మురుగునీటిలోనే ప్రయాణిస్తున్నారు దానికితోడు ఎక్కడ గుంతలు ఉన్నాయో అని భయం భయంగా విద్యార్థులు పాఠశాలకు చేరుకోవటానికి చాలా ఇబ్బందులు పడుతూ ప్రయాణిస్తున్నారు అంతే కాకుండా రోడ్డుకు చెత్తా చెదారం నిల్వ ఉండటంతో దోమల సంఖ్య విపరీతంగా పెరగడం తో మండల వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మండల కేంద్రంలోని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది.పారిశుధ్య లోపంతో ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. రోడ్లపైకి మురికి నీరు వస్తున్న, అధికారులు పట్టించుకోకపోవడం వారి పనితీరు కు నిదర్శనంగా చెప్పవచ్చు. ఓ అధికారి శుక్రవారం మధ్యాహ్నం నుంచి శనివారం ఎటువంటి పర్మిషన్ లేకుండా తన సొంతరుకు వెళ్లిపోతాడు విధులకు సోమవారం ప్రత్యక్షమవుతారు. స్థానిక సమస్యలు చెప్పుకోవడానికి ప్రజలు వెళితే ఇతని మాటతీరు నటన సినీ హీరో విక్రమ్ నటించిన అపరిచితుడు సినిమానే తలపించేలా ఉంటుంది.అధికారులు మండల కేంద్రంలో పర్యటించడం కూడా మర్చిపోయారు.ఈ మురికి నీటిలో పడుతూ లేస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని వాహన చోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం నెలకు ఒక్కసారైనా మురికి నీటి కాలువను శుభ్రం చేయాల్సి ఉండగా అవేమి పట్టనట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు మొద్దు నిద్రను వీడి డ్రైనేజీలోని చెత్తా చెదారాన్ని తొలగించాలని మురుగునీరు రోడ్డు మీదకు రాకుండా పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

## పేద మహిళకు నిత్యావసరాలు అందజేత..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మల మురళి, ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్. హేమలత సమక్షంలో పకీరమ్మ అనే పేద మహిళకు రెండు నెలలకు సరిపడా సరుకులు అందించారు. పకీరమ్మ ప్రభుత్వాసుపత్రిలో సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తోంది. పకీరమ్మ కూతురు, కుమారుడు మృతి చెందడంతో కూతురు కుమారుడి పిల్లలను ఫకీరమ్మ పోషిస్తుంది. ఆమె ఆర్థిక ఇబ్బందులను గమనించి బాధ్యతగా బుధవారం పుట్టినిల్లు ఆశ్రమంలో నిర్మలమురళి, డాక్టర్ ఆర్ఎంవో హేమలత సమక్షంలో రెండు నెలలకు సరిపడా సరుకులు, ఒక బియ్యం ప్యాకెట్ అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు మా తమ్ముడు కమలాకర్ సతీమణి భాగ్యలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. డాక్టర్.జి.హేమలత మాట్లాడు తూ పుట్టినిల్లు ఆశ్రమం వృద్ధులు మహిళలు ఉండటానికి సౌకర్యం గా ఉందన్నారు. తనకు రెండు నెలలకు సరిపడా సరుకు లు అందించిన నిర్మల మురళికి పకీరమ్మ ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాయిపల్లవి, శోభ, రాము, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ సమర శంఖం..

### - 11న జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా
### - జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి పిలుపు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, పేద విద్యార్థులకు పీజీ విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం లో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా జూలై 4వ తేదీ నుండి పదవ తేదీ వరకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర సమితి పిలుపుమేరకు కార్యక్రమాలు విజయవంతం చేసుకుని ఈ నెల 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా అనంతపురం నగరంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ నగర అధ్యక్షులు మంజునాథ్ కోశాధికారి నాని సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు సాయి బాబ్జాన్ పాల్గొన్నారు.

## గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - డియంహెచ్ఓ డాక్టర్ ఈబి దేవి



అనంతపురం, మేజర్ న్యూస్ : గార్లదిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఆకస్మికంగా తనికీ చేశారు . ఈ సందర్భంగా ప్రతి నెల 9 , 10 వ తేదీ లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో గర్భిణి మహిళల కోసం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృ అభియాన్ పథకం లో గర్భిణి మహిళలకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను పరిశీలించారు. అలాగే వైద్య సేవల రికార్డులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు అలాగే వైద్య సిబ్బంది కి పలు ఆదేశాలు , సూచనలు చేశారు , ముఖ్యంగా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న గర్భిణి లను గుర్తించి వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు తద్వారా సుఖప్రసవం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,అలాగే వైద్య సేవలు కోసం అధిక సంఖ్యలో వచ్చిన గర్భిణి ల తో వారికి అందుతున్న వైద్య సేవలను గూర్చి అడిగి తెలుసుకున్నారు .డి యం హెచ్ ఓ తో పాటు డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ ఈ ఓ గంగాధర్ పాల్గొన్నారు .

## ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేత

పామిడి, మేజర్ న్యూస్: మండలంలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన భావసార క్షత్రియ కుల విద్యార్థులకు బుధవారం డబ్బిదార్ ఫిర్కా భావసార క్షత్రియ సమాజ్ అధ్యక్షులు జే శ్రీనివాసరావు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అలాగే 45 మంది పేద మహిళలకు దాతల సహాయంతో చీరలు అం దజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కే శ్రీనివాసరావు, రాజశేఖర్, రవీంద్రనాథ్, దత్తు, తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త కార్మికుల సమ్మె
# హిందూపురంలో భారీ ర్యాలీ..

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు హిందూపురంలో సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేసిన అన్నీ రంగాల ఉద్యోగ కార్మికులు వివిధ రంగాల కార్మికులు 600మంది ఇందిరా పార్క్ నుండి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ సర్కిల్ ఎన్టీఆర్ సర్కిల్ గాంధీ సర్కిల్ ప్రైవేట్ బస్టాండ్ మీదుగా ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ నందు మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ విఆర్ రాము అధ్యక్షతన సత్యసాయి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ హాజరై వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ కార్మిక కర్షకులపై యుద్ధం చేస్తున్నారన్నారు. గత 15 సంవత్సరం నుండి ఏ రంగా కార్మికులకు కూడా అనా పైసా కూడా ధరలకు అనుకూలంగా జీతం పెంచలేదు. బ్రిటిష్ కాలం నాటి కార్మికులు ప్రాణాలర్పించి సాధించుకున్న కార్మిక అనుకూల చట్టాలను లేబర్ కోడ్స్ తో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అందులో భాగంగా కరోనా టైంలో దేశ ప్రజలంతా కరోనా భయంతో బిక్కుబిక్కుమంటూ ఉన్న సందర్భంలో కార్పొరేట్లకు అనుకూలంగా పార్లమెంట్లో ఎలాంటి చర్చ లేకుండా కార్మిక సంఘాలను సంప్రదించకుండా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకోవడం జరిగిందన్నారు. అనేక 29 చట్టాలు ఈ కోడ్స్ ద్వారా రద్దయ్య ప్రమాదం ఉందన్నారు. ఈ చట్టాలన్నీ అదాని అంబానీ కార్పొరేట్ల కోసం తీసుకురావడం కార్మికుల పైన పని భారం పెంచుతూ 10, 12 గంటలు పని చేయాలని ఒక రోజుకు 170 జాతీయ వేతనం సరిపోతుందని చట్టాలు తీసుకోవడం దుర్మార్గమైన విషయం. మోడీకి మద్దతుగా రాష్ట్ర చంద్రబాబు ప్రభుత్వం కూడా జూన్ 4వ తేదీన మంత్రుల క్యాబినెట్లో 8గంటల పని దినాన్ని 10గంటలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం చంద్రబాబు కూడా కార్మిక ద్రోహిగా చరిత్రలో నిలిచిపోయినాడు. కార్పొరేట్ల



లాభాల కోసం కార్మిక హక్కులను హరిస్తూ కార్మికులను బానిసలుగా చూడడం సిఐటియు సంఘంగా పూర్తి గావ్యతిరేకిస్తూ ఖండిస్తున్నాం ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం అలాగే చంద్రబాబు ప్రభుత్వం దేశ సంపదంత కార్మికుల శ్రమ అని విషయాన్ని గుర్తించి కార్మికుల లేకపోతే సంపద లేదని విషయాన్ని ఆలోచన చేసి కార్మికులకు ఉన్న హక్కులను అమలు చేయాలని కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత అన్నీ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని ఉద్యోగ ఉపాధ్యాయ రాజకీయ పార్టీలను కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హిందూపురం పట్టణ కో కన్వీనర్ రామకృష్ణ, మెడికల్ రీప్స్ యూనియన్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి రామ్మూర్తి, ఆశా వర్కర్స్ యూనియన్ మమతమ్మ, రాజమ్మ, సివిల్ సప్లై యూనియన్ కార్యదర్శి శ్రీరాములు, గణేషు, మూర్తి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అరుణ, సెక్టర్ లీడర్స్ శిరీష, నాగమ్మ, పద్మక్క, శైల మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున, జగదీష్, ఉపాధ్యక్షులు చంద్ర, బాబయ్య, మహిళలు గంగరత్న, మహేశ్వరమ్మ, సుబ్బలమ్మ, ఆర్ ఎల్ ఎఫ్ యూనియన్ నుండి లక్ష్మీకాంతం, జై చంద్ర, మార్కెట్ అమాలిస్, ఇర్ఫాన్, రెహమాన్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి మరిచి.. వినాశనం సృష్టించారు

### - పూలకుంట గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చేయడం అటు ఉంచితే.. అంతటా వినాశనం సృష్టించారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండలం పూలకుంట గ్రామంలో ఆమె పర్యటించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టపాసులు కాలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. సంక్షేమ పథకాలు అమలుపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ముఖ్యంగా తల్లికి వందనం, పింఛన్ల పెంపుపై గ్రామంలో అన్నిచోట్ల మంచి స్పందన కనిపించింది. గ్రామంలోని ప్రధాన రహదారితో పాటు బీసి, ఎస్సీ కాలనీలను సందర్శించారు. బీసీ కాలనీలో సిసి రోడ్లు వేయాలని ఎమ్మెల్యే సునీతకు విజ్ఞప్తి చేశారు. గతంలో నిర్మించిన సిసి రోడ్డు మధ్యలో ప్రస్తుత పంచాయతీ సర్పంచ్ పైప్ లైన్స్ కోసం తవ్వి సరిగా ప్యాచ్ వర్క్ చేయకుండా ఉన్న రోడ్డును ధ్వంసం చేసినట్లు స్థానికులు వాపోయారు. అలాగే గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం విద్యుత్ లైన్ ఏర్పాటుకు సంబంధిత అధికారులతో మాట్లాడి... వారం రోజుల్లోపు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఇటీవల అనారోగ్యంతో అక్కుల రెడ్డి అనే టీడీపీ నాయకుడు మరణించగా వారి ఇంటికి వెళ్లి అతని భార్య వెంకటలక్ష్మిని పరామర్శించారు. అనంతరం పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ మరియు చియ్యేడు సాయినాథ్ రెడ్డి ఇతర దాతల సహకారంతో ఏర్పాటు చేసిన రక్షిత త్రాగునీటి ప్లాంట్ ను గ్రామస్థులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



పరిటాల సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి కనీసం గ్రామాల్లో మౌలిక వసతులు గురించి కూడా పట్టించుకోలేదన్నారు. తాము మొదలు పెట్టిన పనులను కూడా ఆపేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. కమీషన్లు ఇస్తేనే పనులు చేస్తామన్నట్టుగా వారి పాలన సాగిందన్నారు. ఏడాది కాలంలోనే రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో రోడ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లు వేయాల్సి ఉందన్నారు ఇప్పటికే సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తున్నామని ఇదే నెలలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కూడా ఉంటుందని చెప్పారు. ఏడాది పాలనపై ప్రజల్లో పూర్తిస్థాయిలో హర్షం వ్యక్తమవుతోందని.. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్య తీర్చడంతో పాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

## కళ్లుమరి పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు 100% పూర్తి..

మరకశిర మేజర్ న్యూస్: మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,ఆదేశాల మేరకు మడకశిర మండలం కళ్లుమరి,పంచాయతీ పరిధిలో గల అగ్రంపల్లి, గంతలపల్లి, తడకలపల్లి, ఎల్లోటి,బూత్ నెంబర్, 232,33,34,35, లలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.వంద శాతం పూర్తి చేయడం జరిగింది.ఈ సందర్భంగా.. ఎమ్మెల్యే,ఎం,స్,రాజు,మాజీ



ఎమ్మెల్సీ, గుండుమల తిప్పేస్వామి. యూనిట్ బూత్ కన్వీనర్లను, అభినందించారు. ఈ కార్యక్రమానికి మడకశిర మండల కన్వీనర్ కళ్ళుమరి,నాగరాజు,యూనిట్ ఇంచార్జ్ బూత్ కన్వీనర్లు,బూత్ కో కన్వీనర్లు డీలర్లు వార్డు మెంబర్లు మరియు అగ్రంపల్లి గంతలపల్లి తడకలపల్లి ఎల్లోటి తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి అమ్మకాలపై పోలీసుల తనిఖీలు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : రాష్ట్ర డిజిపి హరీష్ గుప్తా , ఆదేశాల మేరకు... జిల్లాలోని విద్యాసంస్థలకు సమీపంలో ఉన్న వ్యాపార సముదాయాలు, బడ్డీలు, దుకాణాలు, టీ కేఫ్ లలో ఆయా పోలీసుల ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది. ఈరోజు కూడా జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయితో తయారు చేసి అక్రమంగా విక్రయించే చాక్లెట్లు, చుట్టలుపై నిఘా వేసి లోతుగా చెక్ చేశారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని 2003 పొగాకు నియంత్రణ చట్టం (%జూూాా%) నిబంధనల మేరకు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యా సంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయించడం లేదు, అనే బోర్డులు ఏర్పాటు చేయాలని వ్యాపారులకు సూచించారు.

# గురు పౌర్ణమి వేడుకలకు సర్వాంగసుందరంగా ముస్తాబైన సంజీవ్ నగర్ షిరిడి సాయిబాబా ఆలయం



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం సంజీవ్ నగర్ లోని శిరిడి సాయిబాబా ఆలయం గురు పౌర్ణమి వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. బుధవారం రాత్రి నుండి ఆలయం విద్యుత్ దీప కాంతులీనుతూ.. శోభాయమానంగా కనిపిస్తోంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానుండడంతో ఆలయ కమిటీ సభ్యులు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. వేకువ జాము నుండి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. భక్తులకు అన్నప్రసాద వసతి కూడా కల్పించారు.

# లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని బంద్

శింగనమల,మేజర్ న్యూస్ :లేబర్ కోడ్స్ ని రద్దు చేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని పుట్లూరు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పోస్ట్ ఆఫీస్, బ్యాంకులు బికేఏంయూ, సీఐటీయూ,ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దయ్య,సూరి,పెద్దిరాజు, ఓబుళపతి, ,ఓబులేసు, పెద్దయ్య దేవరాజ్, దావీద్, భాస్కర్ రెడ్డి, నాగభూషణం, శ్రీనివాసులు, కుళశేఖర్, నారాయణ, రాజశేఖర్, లక్ష్మన్న,లింగాల ఓబులేసు, ఈశ్వరయ్య, శివ, నౌవ శేఖర, పెద్దన్న,బాలప్ప, చిన్నరంగడు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా వైసీపీ నాయకుడు తిప్పేరుద్రయ్య జన్మదిన వేడుకలు

హిందూపురం మేజర్ న్యూస్: -రూరల్ మండల పరి ధిలోని గోళాపురం గ్రామంలో సీనియర్ వైసీపీ నాయకులు తిప్పే రుద్రయ్య జన్మదిన వేడుకలు అభిమానులు పార్టీ నాయకుల మధ్య తన స్వగ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అభిమానులు నాయకులు గ్రామ ప్రజలు తిప్పే రుద్రయ్యకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అదేవిధంగా గోళాపురం గ్రామంలో ఎన్నో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ముందుండి నడిపించారని ప్రజలకు అందుబాటులో ఉన్న గొప్ప మనసున్న నాయకుడని కొనియాడారు. అదేవిధంగా ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని అనుగ్రహంతో మరెన్నో ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని వారు కోరారు. ఈ సందర్భంగా తిప్పే రుద్రాయ మాట్లాడుతూ వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అదేవిధంగా పార్టీని బలోపేతం చేస్తూ 2029లో వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.



# హిందూపురంలో ఎల్ఐసి సిబ్బంది సమ్మె

హిందూపురం మేజర్ న్యూస్: - ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణం విడనాడాలని బుధవారం స్థానిక పట్టణంలోని హిందూపురం శాఖ ఎల్ఐసి ఉద్యోగుల సమ్మె కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బి.నరసింహులు డిమాండ్ చేశారు.అధ్యక్షులు ఎల్ .చంద్రకళ ఆధ్వర్యంలో స్థానిక బ్రాంచ్ (శాఖ )కార్యాలయం ఎదుట దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన సమ్మె కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీమా చట్టాల సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నారని, ఈ ఆలోచన విరమించాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసిలో ప్రభుత్వం తన వాటాలను ఉపసంహరించుకునే కార్యక్రమం మరోమారు చేపట్టనున్నదని, దీని వల్ల సంస్థకు, పాలసీదారులకు ఏ రకమైన ప్రయోజనం లేదని అన్నారు. బీమా ప్రీమియంలపై భారంగా మారిన 18 శాతం జీఎస్టీని తగ్గించాలని ఆయన కోరారు. సంస్థలో పని భారం బాగా పెరిగిందని, 3,4 తరగతుల సిబ్బంది కోసం రిక్రూట్మెంట్ తక్షణం చేపట్టాలన్నారు. దేశంలో రాజస్థాన్, మరో నాలుగు రాష్ట్రాలు కొత్త పెన్షన్ విధానానికి స్వస్తిపలికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని, ఎల్ఐసి లో కూడా అందరికీ పాత పెన్షన్ విధానమే



అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా లియాఫీ నాయకులు కదిరప్ప, ఎన్ ఎఫ్ ఐ ఎఫ్ డబ్ల్యూ ఐ నాయకులు రామకృష్ణ, క్లాస్ 1 ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు గోవింద్ నాయక్,వాలేనాయక్, వినయ్ సమ్మెకు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు , మధుసూదన్ రావు , రామాంజనేయులు, గంగాధర్, శ్రీలక్ష్మి , మాధురిబాయ్, మాధురిలత,జ్యోతిర్మయి , మాధవి ,నాగారత్న,స్వర్ణంభ, నాగరాజు, రామచంద్రప్ప, మనీష్ ప్రితం, రవి తేజ, సందీప్,పెన్షన్ యూనియన్ సభ్యులు కె.సి. నాగప్ప, ఎన్. నరసింహారెడ్డి ,నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురంలో బ్యాంక్ ఎంప్లాయిస్ సార్వత్రిక సమ్మె

హిందూపురం మేజర్ న్యూస్:- ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ పిలుపుమేరకు సార్వత్రిక సమ్మె కారణంగా హిందూపురం బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ తరపున బుధవారం స్థానిక కెనరా బ్యాంక్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. ఇందులో భాగంగా హిందూపురం బ్యాంక్ ఎంప్లాయిస్ అందరు పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా లేబర్ కోడ్ ల ను ఉల్లంఘించి కేంద్ర ప్రభుత్వం అమెండ్మెంట్ చేయాలని చేస్తున్నారు. దానికి నిరసనంగా బ్యాంకుల్లో అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి శాశ్వత నియామకాలు చేపట్టాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలను బలోపేతం చేయాలని, బ్యాంకులో ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని, ఎల్ఐసి లో పెట్టుబడుల ఉపసంహరణ వెంటనే ఆపాలని, భీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పెంపు వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ జనరల్ భీమా కంపెనీలను ఒకే సంస్థగా విలీనం చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల్లో తగినన్ని శాశ్వత నియామకాలు చేపట్టాలని ఎన్పీఎస్ విధానాన్ని బ్యాంకుల్లో గాని, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో రద్దుచేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, బడా కార్పొరేట్లకు ఇచ్చిన రుణాలను వారు చేసిన మొండి బకాయిల




వసూలుకు కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే వివిధ బ్యాంకుల్లో విధిస్తున్న కస్టమర్ చార్జీలు తగ్గించాలని, జీవిత బీమా ప్రీమియంపై జిఎస్టి ఎత్తివేయాలని ,ఆరోగ్య భీమా ప్రీమియంపై జిఎస్టి ఎత్తివేయాలని ,యూనియన్ వ్యతిరేక లేబర్ కోడ్ ను ఎత్తివేయాలని, ఇలాంటి ప్రధానమైన డిమాండ్లతో సమ్మె చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఎంప్లాయిస్ కమిటీ కన్వీనర్ బి. ప్రసన్నకుమార్ , కరూర్ వైశ్య బ్యాంక్ బాలకృష్ణ ,బ్యాంక్ ఆఫ్ ఇండియా రంగనాథ్,యూనియన్ బ్యాంక్ శశి కుమార్, అదేవిధంగా పెద్ద ఎత్తున బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెకు ఆర్టీసీ ఉద్యోగుల సంఘీభావం

రాయదుర్గం, మేజర్ న్యూస్: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మిక, ఉద్యోగ సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై, సంఘీభావం తెలిపినట్లు ఏపీ పీటీడీ(ఆర్టీసీ) నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో కార్యదర్శి హెచ్ టీ స్వామి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాజు, రీజనల్ వైస్




ప్రెసిడెంట్ దామోదర్, రీజనల్ అసిస్టెంట్ సెక్రటరీ సిద్దేశ్వర్, గ్యారేజ్ అధ్యక్ష, కార్యదర్శులు దూద్ పీరా, సతీష్ కుమార్ తో పాటు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.